53

# నిర్మాణ సమస్యలు

OFFICE OF THE ... OF BOOKS
4 - MAR 1939
MADRAS

S/No 211
Acc No 6727

పుచ్చలపల్లి సుందరయ్య

53

OFFICE OF THE REGISTRAR OF BOOKS
4 - MAR 1939
MADRAS

నిర్మాణ

# నిర్మాణ సమస్యలు

211
6727

పుచ్చలపల్లి సుందరయ్య
కార్యదర్శి,
ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ.

వెల అణా

సెప్టెంబరు, 1938

నవశక్తి ప్రెస్, బెజవాడ

నవశక్తి కార్యాలయం, బెజవాడ.

# ఉపోద్ఘాతము.

ఆంధ్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్యనిర్వాహక వర్గము 1937 డిశంబరు నెలలో సమావేశమై నిర్మాణ సమస్యలపై కొన్ని తీర్మానాలను గావించింది. గత ఏడు మాసాల అనుభవము కూడ అ తీర్మానముల ఆవశ్యకతను చాటుతుంది. 1938 జూన్ నెలాఖరున తిరిగి సమావేశమై కావలసిన మార్పులు చేసింది. ముఖ్యంగా, కాన్ఫరెన్సుల విషయములో పార్టీ చేసిన తీర్మానములను ప్రతివ్యక్తి గమనించాలి.

నేడు జరిగే కాన్ఫరెన్సులలో, ప్రతినిధులు వివిధ స్థలాల నుండి వస్తారు. ప్రతినిధులు ముఖ్యంగా చేయవలసిన పని; వారిని రోజురోజూ ఎదుర్కొంటూ ఉన్న సమస్యలను గూర్చి ఆలోచించాలి. సంఘాలను విరివిగా ఏవిధంగా స్థాపించడము; సభ్యులు విరివిగా ఏలా చేర్పించడము; సంఘటన విషయములో వారి నెదుర్కొనే కష్టాలను ఏవిధంగా దూరము చేయడము; ప్రజల మధ్య ఏయే విషయాలపై ఏయే విధంగా ప్రచారము చేయడము, వీనిని గూర్చి తమ అనుభవాలను తెల్పుకొని నిర్ణయాలకు రావలసి యుంటుంది. ప్రస్తుతము జరిగే కాన్ఫరెన్సులలో దీనికి కావలసిన అవకాశము దొరకడము లేదు. అనేక తీర్మానాలను త్వరలో ముగించడానికి పూనుకొంటారు. సరియైన చర్చ సాగదు. వచ్చిన ప్రతినిధులంతా కేవలము ప్రేక్షకులుగా ఉండిపోతున్నారు. అనవసరముగా కాలము ధనము వృధాయవుతూ ఉంది. మీటింగులు మీద మీటింగులు, కాన్ఫరెన్సుల మీద కాన్ఫరెన్సులు జరుగుతూ ఉన్నవి. ఆందోళనకు తగిన నిర్మాణము మనకు లేకపోతూ ఉంది. ఈ లోపాన్ని గుర్తించి నిర్మాణానికి ప్రాధాన్యము ఇవ్వడానికి డిశంబరులో పార్టీ ఈ నిర్ణయాలను గావించింది.

ఈ సూచనలు కూడ చాలవని గత ఏడు నెలల అనుభవము. రుజువు చేస్తుంది. డెలిగేట్ల మీటింగులతోపాటు మహా సభలనేవి యుండరాదు. డెలిగేట్ల మీటింగులు మాత్రమే ప్రతి సంఘానికి ఉండాలి. ప్రచారము కోసం, ఆందోళన కోసం, నాయకుల యాత్రలు ఏర్పాటు చేయవచ్చు. బ్రహ్మాండమైన సభలు, ప్రతి గ్రామంలో, ప్రతి ఫిర్కాలో, ప్రతి తాలూకాలో, ఏర్పాటు చేయవచ్చు. కాని వివిధ సంఘాల యొక్క ప్రతినిధుల సభలు జరుగుతూ ఉన్నప్పుడు, ఈ బహిరంగ ప్రజా సమావేశాలున్నచో, ఆ సభల ఉద్దేశ్యము కొనసాగక పోవడం, ఆర్థికంగా దెబ్బ తినడము, నిర్మాణంగా నాశనము కావడము జరుగుతుందనడములో ఏమీ అతిశయోక్తి లేదు. ఈ విధంగానే పార్టీ కార్యనిర్వాహక వర్గము గత జూన్ నెలలో తీర్మానం చేసింది. ఈ తీర్మానాలన్నీ నవశక్తి లో ప్రకటించబడ్డాయి.

డిశంబరు నెలలో చేసిన తీర్మానాలతో పాటు, ఈక్రింది విషయములను గూర్చి కొన్ని సూచనలు కూడ ఈ పుస్తకములో ఇవ్వబడ్డాయి. ఆ సూచనలు పార్టీ తీర్మానాలు కావని పాఠకులు గుర్తించాలి.

"బహిరంగ సభలను, కాన్ఫరెన్సులను ఏవిధముగా ఏర్పాటు చేయాలి?

ఊరేగింపులు ఏవిధంగా ఏర్పాటుచేసి నడపాలి?

వివిధ సంస్థల ఆఫీసుల నేవిధంగా ఉంచాలి?

సభలలో ఉపన్యాసాల ధోరణి?

ప్రజలలో ఏవిధంగా పనిచేయాలి?

నివేదికల నేవిధంగా తయారు చేయాలి?

(a) బహిరంగ సభలను గూర్చిన నివేదికలు

(b) సమ్మె, రైతుపోరాటము, ఘటన వీనిని గూర్చిన నివేదికలు



(c) ఒక వ్యక్తి తానుచేసే పనినిగూర్చిన నివేదిక

(d) ఒక సంఘము యొక్క నివేదిక

(e) ఒక పార్టీయొక్క నివేదిక

అధ్యయన తరగతులు

మోడల్ కాన్స్టిట్యూషనులు

(a) కార్మిక సంఘాలు

(b) వ్యవసాయ కూలీల సంఘాలు

(c) రైతు సంఘాలు

(d) విద్యార్థి సంఘాలు

(e) యువజన, స్త్రీ సంఘాలు"

# విషయసూచిక.


1. ఉపోద్ఘాతము
2. కాంగ్రెసు కాంగ్రెసు సోషలిస్టు పార్టీల కుండు సంబంధము. (డిశంబరులో పార్టీ చేసిన తీర్మానము)
3. వివిధ సంఘాల కార్య నిర్వాహక వర్గములు (తీర్మానం)
4. వివిధ సంఘాల నివేదికలు (తీర్మానం)
5. వివిధ సంఘాల ఆర్థిక స్థితి (తీర్మానం)
6. వివిధ సంఘాల కాన్ఫరెన్సు లేవిధంగా ఉండాలి. (తీర్మానం)
7. బహిరంగ సభలను, కాన్ఫరెన్సులను ఏవిధంగా ఏర్పాటు చేయాలి
8. ఊరేగింపులు, ఏవిధంగా ఏర్పాటుచేసి నడపాలి
9. వివిధ సంస్థల ఆఫీసుల నేవిధంగా ఉంచాలి
10. సభలలో ఉపన్యాసాల ధోరిణి
11. ప్రజలలో ఏవిధంగా పనిచేయాలి
12. నివేదికల నేవిధంగా తయారు చేయాలి
    - (a) బహిరంగ సభలను గూర్చిన నివేదికలు
    - (b) సమ్మె, రైతుపోరాటము, ఘటన వీనిని గూర్చిన నివేదికలు
    - (c) ఒక వ్యక్తి తానుచేసే పనినిగూర్చిన నివేదిక
    - (d) ఒక సంఘము యొక్క నివేదిక
    - (e) ఒక పార్టీయొక్క నివేదిక
13. అధ్యయన తరగతులు
14. మోడల్ కాన్‌స్టిట్యూషనులు
    - (a) కార్మిక సంఘాలు
    - (b) వ్యవసాయ కూలీల సంఘాలు
    - (c) రైతు సంఘాలు
    - (d) విద్యార్థి సంఘాలు
    - (e) యువజన; స్త్రీ సంఘాలు


# కాంగ్రెసు - కాంగ్రెసు సోషలిస్టు పార్టీల సంబంధము.

I. నేడు, సోషలిస్టు పార్టీ ప్రజా సామాన్యము మధ్య ఏ కార్యక్రమాన్ని అవలంబించి పని చేస్తుందో, ఆ కార్యక్రమాన్ని పూర్తిగా కాంగ్రెసు చేత అంగీకరించేటట్లు చేయడానికి పూనుకొని వుంది. అందుచే నేడు సోషలిస్టుల పని కాంగ్రెసు చేయవలసిన పని కన్న భిన్నముకాదు. అందుచే కాంగ్రెసులో పనిచేసే సభ్యులు కాంగ్రెసు పని అనేది వేరు అని, దాని కొరకు ప్రత్యేక కృషి చేయవలసి యుంటుందని అనుకోరాదు. కాంగ్రెసు పని, కార్మిక కర్షక యువజన స్త్రీ విద్యార్థి సంఘాల బదపర్చి వారివారి రోజు కష్టాలను వారివారి సంఘాల ద్వారా పోగొట్టడమే. ఒక ప్రత్యేక తరగతి తన కష్టాలను పోగొట్టుకొనుటకు ప్రయత్నిస్తూన్నపుడు దానికి మిగిలిన తరగతుల యొక్క సానుభూతి కలిగేటట్లు కాంగ్రెసు చేయాలి. అయితే ఈ సహాయము, సానుభూతి, కనబరిచేటప్పుడు కాంగ్రెసు, కార్మికకర్షకుల హక్కులకొరకు, వారిని పీడించే వారి హక్కులకంటె ప్రాధాన్యత ఇవ్వవలసి యుంటుంది. కాంగ్రెసు సభ్యులను చేర్పించుట, ప్రతి గ్రామములో కాంగ్రెసు సంఘాలను ఏర్పరచుట, పై కమిటీలతోను, క్రింది కమిటీలతోను, ఉత్తర ప్రత్యుత్తరములు మొదలగు నిర్మాణ సమస్యలు ప్రత్యేకంగా కాంగ్రెసు పనులే! అయితే యీ పనులను సోషలిస్టులు చేయునపుడు ఇప్పుడవలంబించే

విధానాన్ని మానుకోవాలి. చాలామంది కాంగ్రెసు కమిటీలను వశపరచుకోవాలని, దానికి ఏ విధంగానైనా కాంగ్రెసు సభ్యలను చేర్పించవచ్చునని అనుకుంటున్నారు. ఈ దృక్పధం పోవాలి. కాంగ్రెసు బలము సంఖ్య మీద కాదు. సభ్యుల చైతన్యం మీద ఆధారపడి వుంటుంది. కాంగ్రెసు సభ్యత్వానికి ఉండవలసిన కనీసపు అర్హత.

1. సంపూర్ణ స్వాతంత్ర్యం రానిదే తమ కష్టాలు పోవు.
2. కాంగ్రెసు సంపూర్ణ స్వాతంత్రానికి పోరాడుతుంది.
3. అందుచే కాంగ్రెసులో చేరి దాని తీర్మానాలకు కనీసము వ్యతిరేకంగానైనా పోకుండా వుండాలి.

అనే సంగతులు తెలిసినవారే కాంగ్రెసులో వుండతగినవారు.

యువజన, కార్మిక, స్త్రీ, రైతు, విద్యార్థి సంఘాలు స్థాపించి, ఈ సంఘ సభ్యులచే కాంగ్రెసు సభ్యులను చేర్పించాలి. ఈ సంఘ సభ్యులకు కాంగ్రెసులో తాము వ్యక్తిగతంగా కూడ ఎందుకు చేరాలో తెలియజేయాలి.

(a) సోషలిస్టులు అధ్యక్ష కార్యదర్శులుగా నున్న స్థానాలలో, జాతీయైక్య సంఘ కార్యక్రమాన్నంతా కాంగ్రెసు కమిటీ ద్వారా జరపాలి.

(b) ఈ కార్యక్రమాన్ని జరుపుతూ ఉన్నపుడు, ఇది కాంగ్రెసు కమిటీ, కాంగ్రెసు సోషలిస్టు పార్టీల సంయుక్త యాజమాన్యము (జాయింటు ఆస్పిసస్) క్రింద జరుగుతూ ఉన్నట్లు ప్రజలు తెలుసుకొనేటట్లు చెయ్యాలి.

(c) కాంగ్రెసు కమిటీ అంగీకరించని జాతీయైక్య సంఘ కార్యక్రమాన్ని, సోషలిస్టు పార్టీ తన యాజమాన్యముననే సాగించాలి.



(d) సోషలిస్టు పార్టీ యీ విధంగా జాతీయైక్య సంఘ కార్యక్రమాన్ని సాగిస్తూ సోషలిష్టు ప్రచారాన్ని కూడ సాగించవలసి యుంటుంది.

(యీ తీర్మానములో నున్న అనేక పొరపాట్లను సవరించి, క్రొత్త తీర్మానము, కాంగ్రెసు, "సోషలిస్టులు" అనుదానిని నవశక్తిలో ప్రకటించారు. ఇది కేవలం, అప్పటి దృక్పధానకి మన ప్రస్తుత దృక్పధానికి గల భేదము తెలియజేయుడానికే ఇచ్చట ప్రకటించాము.)

## వివిధ సంఘాల కార్యనిర్వాహక వర్గములు

1. (జిల్లా) ప్రజాసంఘ కార్యనిర్వాహక వర్గములను ఎన్నుకొనునపుడు, దానికి లోబడిన (తాలూకా) ప్రజా సంఘములలో బాగుగాపనిచేసే వ్యక్తులను సాధ్యమైనచో (తాలూకా) సంఘమున కొకరిని చొప్పున ఎన్నుకోవాలి. వారు తరచు ఆ సంఘాల కార్యదర్శులై యుందురు.

2. ప్రజాసంఘ కార్యనిర్వాహక వర్గములోనివారు తమ తమ ప్రదేశములలో ముఖ్యముగా పనిచేయాలి.

3. కార్యదర్శి ఏ ప్రదేశానికీ బాధ్యత వహించక మొత్తపు సంఘ నిర్మాణానికి బాధ్యత వహించి వుండాలి.

3. ఒక ప్రజా సంఘ కార్యనిర్వాహక సంఘ సభ్యులు మరియొక ప్రజా సంఘముయొక్క కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా కూడ వుండరాదు. గ్రామ, ఫిర్కాలలో ఈ నియమము ప్రస్తుతము వర్తింపదు.

4. స్థానిక, తాలూకా, జిల్లా, ప్రజా సంఘ కార్యదర్శులు, అధ్యక్షులు, కార్యనిర్వాహక వర్గ సభ్యులు, ఆయా

స్థానిక, తాలూకా, జిల్లా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్యనిర్వా హక సభ్యులుగగాని. లేక ఆయా కాంగ్రెసు కమిటీలయొక్క గాని, కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గ సభలయొక్కగాని, సభ్యులుగ వుండవచ్చును.

6. ప్రతి క్రాంగెసు సోషలిస్టు పార్టీ కార్యనిర్వాహక వర్గ సభ్యులలో, ఆయా ప్రజా సంఘములయొక్క కార్య దర్శులు గాని. అధ్యక్షులుగాని, కార్యనిర్వాహక సభ్యులలో నొక రైనాగాని సోషలిష్టులుగా ఉన్నచో, వుండవలయును!

7. ఒక సంఘముయొక్క కార్యదర్శి, అధ్యక్షులు, మరియొక సంఘముయొక్క కార్యదర్శిగాగాని, అధ్యక్షులుగా గాని వుండరాదు.

8. పై సంఘాలయొక్క కార్యనిర్వాహక వర్గ సభ్యులు క్రింది సంఘాలయొక్క కార్యనిర్వాహ్య సంఘ సభ్యులుగా వుండ నవసరములేదు.

9. పై సంఘాలయొక్క సభ్యులు క్రింది సంఘాల చర్చలలో పాల్గొనుటకు హక్కు కలిగివుందురు. ఆయా ప్రదే శాలలోని పై సంఘ సభ్యులకు సభా సమావేశముయొక్క నోటీసు యివ్వవలయును.

10. సోషలిస్టు పార్టీ కార్యనిర్వాహక వర్గ సభ్యులు కాంగ్రెసు కమిటీల కార్యనిర్వాహక వర్గములో వుండవచ్చును.

11. సోషలిస్టు పార్టీ కార్యనిర్వాహక వర్గములోని ప్రజా సంఘ సభ్యులనే కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గములో ప్రజా సంఘ సభ్యులు పంపవలసి నప్పుడు పంపుట శ్రేయ స్కరము.

12. పై నియమాలు, ఒక్కొక్కరికి ఒక్కొక్క పని అనే సూత్రాన్ననుసరించియే చేయబడ్డాయి. ప్రజా సంఘా లనగా రైతు, కార్మిక, స్త్రీ, విద్యార్థి, యువజన సంఘాలు.



# నివేదికలు.

I. క్రింది సంఘముల నుండి పై సంఘములకు ప్రతినిధులుగ వెళ్ళువారు క్రింది సంఘముల దృక్పథమును వెల్లడించ వలయును. పై సంఘాలలో జరిగిన చర్చ, కార్య కలాపము నంతను క్రింది సంఘాలను సమావేశ పరచి నివే దించ వలయును.

II. సంఘాలు సరిగా పని చేయాలంటే తాము చేసిన పనిని గూర్చి పై సంఘాలకు నివేదికలు వారమున కొకసారి లేక కనీసము నెల కొకసారియైనా పంపవలెను. ప్రత్యేక దినోత్సవములు, ప్రత్యేక సంఘటనలు, ప్రత్యేక కార్యాచరణ గూర్చి ప్రత్యేక నివేదికలను వెంటనే పంపించుచుండ వల యును.

III(a) స్థానిక ప్రజా సంఘములు (రైతు. కార్మిక మొదలగు సంఘాలు) తమ నివేదిక యొక్క ఒక ప్రతిని స్థానిక సోషలిస్టు పార్టీకి పంపవలయును. తాలూకా ప్రజా సంఘము, తన నివేదికను ఒక ప్రతిని జిల్లా సంఘము నకును, మరియొక ప్రతిని తాలూకా సోషలిస్టు పార్టీకును పంపాలి. తాలూకా సోషలిస్టు పార్టీలు, తమకు స్థానిక సోష లిస్టు పార్టీలు పంపిన నివేదికలను, తాలూకా ప్రజా సంఘ ములు పంపిన నివేదికలను ఆధారముగా చేసుకొని జిల్లా సోషలిస్టు పార్టీకి ఒక నివేదికను పంపవలయును. జిల్లా ప్రజా సంఘములు తమ నివేదికల ఒక ప్రతిని తమ తమ రాష్ట్రి ప్రజా సంఘములకును, మరియొక ప్రతిని జిల్లా సోషలిస్టు పార్టీకిని పంపాలి. జిల్లా సోషలిస్టు పార్టీ తనకు వచ్చిన తాలూకా సోషలిస్టు పార్టీ నివేదికలను, జిల్లా ప్రజా సంఘ ములు పంపిన నివేదికలను ఆధారము చేసుకొని ఒక నివేది కను రాష్ట్రి సోషలిస్టు పార్టీకి పంపును. రాష్ట్రి సోషలిస్టు

పార్టీకి వివిధ రాష్ట్రీ ప్రజా సంఘాలు తమ నివేదిక ప్రతిని ఒక దానిని, అట్లే మరియొక ప్రతిని అఖిల భారత సంఘము నకును పంపవలయును. అఖిలభారత ప్రజా సంఘములు తమ తమ నివేదికలను అఖిల భారత కాంగ్రెసు సోషలిస్టు పార్టీకి పంపును. (పజా సంఘులు పంపవలయునన్న పదాలకు అర్థము ప్రజా సంఘాలలో పనిచేయు సోషలిస్టులు పంపవల యునని)

(b) సోషలిస్టు పార్టీకివలె కాంగ్రెసు సంఘమునకు కూడ పై విధముగనే రిపోర్టులు పంపుచుండ వలయును.

## ఆర్థిక పరిస్థితి.

I. ప్రతి సంఘము తన పనులన్నిటికీ కావలసిన ధనము, ముఖ్యముగా నిర్మాణావశ్యకతలకు కావలసిన డబ్బు సభ్యుల చందాల మూలంగా వసూలు చేయడానికి ప్రయత్నించాలి.

II. ప్రత్యేక కార్యాలకు విరాళముల మీద ఆధార పడవచ్చును. ఆ విరాళములు కూడ సభ్యులనుండి వచ్చే (special contributions) మాత్రమే అయి ఉంటాయి.

III(a) కాలాన్నంతా సంఘాల పనిలో గడపే వ్యక్తులకు భృతి అవసరము. ఏలనన తిండిలేక పని సాగించ లేము. ఏదో వృత్తి చేసుకుంటూ పనిని జయప్రదంగా సాగించ లేరు. వృత్తియు లేక, భృతీ యువ్వలేక పని చేయడానికి ఒక వ్యక్తి ఆస్తి శాశ్వతంగా చాలదు. కాబట్టి ఇది చాల అవ సరము.

(b) కార్యదర్శి, అధ్యక్షులకు నెల భృతి ఇవ్వ వల యును.



(c) కార్యదక్షకి నిర్వాహక వర్గ సభ్యులకు ప్రయాణ ఖర్చులు ఇవ్వవలయును.

## వివిధ సంఘాల కాన్ఫరెన్సులు ఏ విధంగా ఉండాలి.

I. కాన్ఫరెన్సులలో రెండు భాగములు ఉండును.

(a) డెలిగేట్ల సమావేశను.

(b). మహాసభ.

II (a) డెలిగేట్ల సమావేశములలో ఆహ్వాన సంఘాధ్య క్షుడు గాని, ప్రారంభోపన్యాసకుడు గాని ఉండడు.

(b) అధ్యక్షుడు తప్పకుండా ఒక డెలిగేట్ అయిఉండాలి.

(c) లేదా, ఈ సమావేశం కలియుటకు ముందు డెలి గేట్లను ఎన్నుకొను సంఘాలు అధ్యక్షుని పేరు సూచించి, ఎక్కువ ఓట్లు వచ్చిన వ్యక్తిని అధ్యక్షునిగా చేయాలి.

(d) ఈ అధ్యక్షుడే మహాసభకు అధ్యక్షుడగును.

(e) డెలిగేట్ల సమావేశములో కార్యదర్శి గత సంవ త్సరములో జరిగిన పని నంతయు నివేదించి, ప్రస్తుతపు అంతర్జాతీయ, జాతీయ పరిస్థితులలో, మన భవిష్యత్కార్య క్రమ మేలాగు ఉండవలయునో సూచించును. రిపోర్టును అంగీ కరించి తీర్మానములు ఉపపాదింపబడి చర్చించబడును.

(f) అధ్యక్షుడు చర్చలలో పాల్గొంటూ చర్చ సవ్య ముగా సాగునట్లు సభను నిర్వర్తించును.

(g) డెలిగేట్ల సమావేశానికి: డెలిగేట్లను, పై సం ఘాల (Higher) సభ్యులను: ఇతర సంఘాలనుండి వచ్చు (Fraternal deligates) సౌహృదత్వమును

వెల్లడించడానికి వచ్చు ప్రతినిధులను మాత్రము రానివ్వ వలయును.

(h) డెలిగేట్ల సమావేశము పూర్తిగా చర్చించి ప్రజలలో తామేలాగు పనిచేయునది నిర్ణయించుకోడానికి సావకాశము వుండాలి. దీనికి అడ్డు తగులకుండానే మహాసభ వుండాలి.

III (a) మహాసభ, డెలిగేట్ల సమావేశము పూర్తియైన పిదప ఆరంభము కావాలి.

(b) ఆహ్వాన సంఘాధ్యక్షుని ఉపన్యాసములు ప్రస్తుత రాజకీయ పరిస్థితులమీద కాక కేవలము స్వాగతమిస్తూ అధ్యక్షుని పరిచయమొనరిస్తూ అధ్యక్షోపన్యాము ప్రారంభమయ్యేటట్లు చూడాలి.

(c) అధ్యక్షోపన్యాసము ప్రజలేమి చెయ్యాలో దాని విషయమై చెప్పాలి. ప్రజలయొక్క సందేహాలను పోగొట్టేటట్లు ఉండాలి. ప్రజల మధ్య ఏ విధంగా పని జేయాలో దానిని గూర్చి ఈ బహిరంగ ప్రజల సభలో చెప్ప నవసరములేదు.

IV ఈ సూత్రాలనన్ని సంఘాలు అవలంబించేటట్లు సోషలిస్టులు చూడాలి.

V సమావేశాలకి రాష్ట్రిమంతటినుండి నాయకుల నందరిని ఆహ్వానింప నవసరములేదు.

VI ఈలాంటి కాన్ఫరెన్సులు జిల్లా సంఘములున్న స్థలములలో కనీసము 20 ప్రాధిమిక సంఘాలైనా లేనిచో జరుప ననసరములేదు. కాంగ్రెస్ సోషలిస్టుపార్టీకి ఇట్టి కాన్ఫరెన్సులు రాష్ట్రానికి తప్ప మిగిలిన వాటికి అవసరములేదు. మిగిలిన వాటికి డెలిగేట్ల మీటింగులుండును.

VII (a) గ్రామ, ఫిర్కా, రైతు, కార్మిక, స్త్రీ, యువజన సభలు, కాన్ఫరెన్సులు, కాజాలవు. కాన్ఫరెన్సు అనగా



ప్రతినిధుల సమావేశములని, పై సూచనలన్నీ చేయబడినవి. ఇట్టి సభలు వారివారి కష్టములను వెల్లడించడానికి డిమాన్‌స్ట్రేషనులు మాత్రమే.

(b) దీనిని మామూలు బహిరంగ సభలలాగనే అరంభించాలి.

(c) ఇది సంవత్సరానికి ఒక పర్యాయమేగాక అవసరమైనప్పుడల్లా ఏదైన కష్టములు వచ్చినప్పుడల్లా చేయవలసి యుంటింది.

VIII జిల్లా, తాలూకా రాజకీయ మహాసభలు కాన్ఫరెన్సులుగా వుండరాదు. రాజకీయ (తిరునాళ్ళగా) ఉత్సవములు (Political demonstrations) గా ఉండాలి. దానికొరకు ఇప్పటివలె కేవలము కాంగ్రెసు సంఘ ప్రతినిధులకే తీర్మానములుపపాదించే హక్కు ఉండకూడదు. అన్ని సామ్రాజ్య వాద వ్యతిరేక సంఘాలు ముందుగా కలసి కొన్ని తీర్మానములను ఏర్పాటు చేసుకొని ఈ రోజు వచ్చిన వేలకొలది ప్రజా సామాన్యముముందు వివిధ సంఘాల తరపున ఉపన్యాసకులు ప్రతి తీర్మానముపై ఉపన్యాసము లివ్వాలి. ఇదికూడ ఒక బహిరంగ సభయే. (డిమాన్ స్ట్రేషన్) కాని అన్ని తరగతులను కలుపుకొన్నది. ఇది సంవత్సరానికి ఒక పర్యాయమే సాగవచ్చు. పదిమైళ్ళు చుట్టు కొలతలో ఉండే ప్రజా సామాన్యము వచ్చే అవకాశము ఉండడానికి ఫిర్కా రాజకీయ సమావేశాలనుకూడా మనము ఏర్పాటు చేయాలి.

IX దీని కోసం, సోషలిస్టు పార్టీ సభ్యులు కృషి చేయాలి.

# బహిరంగ సభలను ఏ విధంగా ఏర్పాటు చేయాలి.

I. నోటీసులు అచ్చువేయించి పంచిపెట్టాలి.

(a) నోటీసులలో, ఆ సభ ఏ యుద్దేశాల కోసం జరుపబడేది, తెలియజేయాలి. అ యుద్దేశాలను గూర్చి కూడ వ్రాయాలి. ఆ మాత్రము నోటీసు ప్రకటించ జాలకపోతే, కేవలము,

1. సభాస్థలము.
2. ఎన్ని గంటలకు జరుగునది.
3. దేనికోసం జరుగునది.
4. ప్రధాన ఉపన్యాసకులు:—పెద్ద అక్షరాలతో ఉండునట్లు ప్రకటించాలి.

(b) నోటీసులలో స్థలమున్నపుడు, ఉపన్యాసకులను గూర్చి వారి పుట్టు పూర్వోత్తరాల గూర్చి వ్రాసే దానికన్న వారు ఉపన్యసించే విషయాన్ని గూర్చి చాల ఎక్కువగా వ్రాయాలి.

(c) నోటీసులను ప్రతిరోజూ పంచిపెట్టాలి.

II. పట్టణములలో ప్రతి పేటలోను. ముందుగ సమయముంటే, వారము రోజులకు ముందుగ నుండియైనా ఈ బహిరంగ సభ దేని కుద్దేశించ బడినది, ఆ సభకు ప్రజలు రావలసిన అవసరమును తెలియజేస్తూ, సభలు జరుపాలి.

ఉప సభలు జరుపడానికి ఈ క్రింది పద్ధతుల నవలంబించ వలయును.

(a) నోటీసులు అచ్చువేయించడము.
(b) దండోరా వేయడము.
(c) వీధి మూలల సభలు జరుపడము.



(d) ఊరేగింపుగా బయలుదేరి పేటలో సభాస్థలానికి ప్రజలను రమ్మని తెలియజేస్తూ వీధులన్నిటిని తిరగడము.

III. ప్రభాత భేరీలు. మధ్యమధ్య ఆగుతూ బహిరంగ సభకు రమ్మని ప్రజలకు కాలము తెలియజేయాలి.

IV. వీధిమూలల సభలు ఏర్పాటు చేయడము. ఏ ఐదుగురో లేక పదిమందియో వాలంటీర్లు కలసి చిన్న ఊరేగింపుగా బయలుదేరి, రాత్రి అయితే, పెట్రోమాక్సు దీపముతో బయలుదేరి, ప్రజలు గుమిగూడియున్న స్థలాలలో, రహదారికి అడ్డులేని విధంగా ఒక ప్రక్కన నిలబడి, బహిరంగ సభయొక్క స్థలము, కాలము, ఏ సంఘాల యాజమాన్యము క్రింద, దేనికోసం జరుపబడుతూ ఉందనే విషయాన్ని తెలియజేసి ప్రజలందరిని హాజరుకమ్మని కోరాలి. ఈ వీధి సభ ఏ పరిస్థితులలోను 10 నిమిషాలను మించి ఉండరాదు.

V(a) సభ జరుగుటకు, ఒకటి రెండు గంటలకు మునుపు, ప్రతి పేటనుండి ఊరేగింపులు బయలుదేరి సభాస్థలానికి వచ్చేటట్లు ఏర్పాటు చేయాలి.

(b) ఈ ఊరేగింపులో కేవలము వాలంటీర్లు మాత్రం లైనులో నిలబడి (కవార్ బాంధకర్. వరుసలుగా) నడువగా ప్రజా సామాన్యము నంతటిని వరుసలుగా నడుచునట్లు చేయాలి.

దీనికోసం, కొందరు మొదటనుండీ లైనులో ఉండక బయట ఉంటూ ప్రజలు వచ్చేకొందీ ఊరేగింపులో జేరి సభకు రమ్మని కోరుతూ, వచ్చేవారిని ఊరేగింపులో నడిచేటట్లు చేయాలి.

(d) వివిధ సంఘాలు, బహిరంగ సభలో పాల్గొనే పక్షాన వివిధ సంఘ కార్యాలయాలనుండి ఇట్టి ఊరేగింపులు బయలుదేర తీయాలి. ప్రతి సంఘము తన సభ్యులందరు

సంఘ కార్యాలయమునకు వచ్చి ఊరేగింపురో చేరేటట్లు చూడాలి.

VI ఎంత చిన్న సభ అయిననూ, సభ జరుగునని ప్రకటించిన కాలానికి కనీసము ఒక గంట ముందు, సభ జరిగే స్థలములో (టేబిలు కుర్చీవేసి) జండా ఎగురవేయాలి. అచ్చట ఒక వాలంటీరు ఉండి, వచ్చిన ప్రజలనంతా కూర్చోపెట్టుకూ ఉండాలి. దీపముకూడా తయారుచేసి యుంచవలయును.

VII. బహిరంగ సభ కొన్ని వేలమంది హాజరవు తారను కొనినపుడు వచ్చిన ప్రజా సామాన్యమును కూర్చొన పెట్టుతూ, అచ్చటచ్చట ప్రజా సామాన్యము మధ్య వాలంటీర్లు కూడ కూర్చోవాలి. ఏమైన అల్లరి జరిగి ప్రజలు లేచిపోడానికి తయరైతే వాలంటీరు వెంటనే వారిని కూర్చొనమని కోరడా నికి సాధ్యమవుతుంది.

VIII. అదే విధముగా మీటింగు పెద్దదయినచో, వేదికచుట్టు వాలంటీర్ల గార్డును ఏర్పాటు చేయాలి.

IX. వచ్చిన ప్రతి ఒకరిని కూర్చోపెట్ట గలిగితే సభ ఎక్కువ సులభంగా సాగిపోతుంది.

X. పెద్ద బహిరంగ సభ అయితే, ప్రజలు, మధ్య, రాకపోకలకు దారిని వదిలి కూర్చొనేటట్లు చేయాలి.

XI(a) మీటింగును ప్రకటించిన సమయానికి తప్పనిసరిగా ఆరంభించాలి.

(b) మామూలు సభలు సాధారణంగా ఒక గంట లోనే పూర్తిచేయాలి.

(c) ప్రత్యేక సభలు రెండు గంటలలో పూర్తిచేయాలి, మూడు గంటలకు మించి ఎప్పుడూ ఉండకూడదు.

(d) వివిధ ఉపన్యాసకులకు, కాల పరిమితి ముందుగా తెలియజేయాలి.



(e) వివిధ సంఘాల తరఫున ఉపన్యాసకులు వచ్చి యున్నపుడు, అందరికీ, సమాన కాలము ఇవ్వాలి.

(f) వివిధ సంఘాల తరఫున సభ జరిగినపుడు ప్రతి యొక సంఘము తరఫున ఉపన్యాసకుని మాట్లాడడానికి అవ కాశము తప్పక ఇవ్వాలి.

XII. ఉపన్యాసకులు అప్రస్తుత విషయాలను గూర్చిగాని, వ్యక్తి దూషణకు గాని. ఆరంభించి నపుడు, అధ్యక్షుడు వారికి హెచ్చరిక గావించి, వానినుండి విరమించే టట్లు చూడాలి. లేనిచో మీటింగు అల్లరిలో ముగియుడానికి అవకాశ ముంటుంది.

## ఊరేగింపులు ఏవిధంగా నడపాలి.

మహాసభల నేర్పాటు గావించడానికి కావలసిన ప్రయ త్నాలన్నీ చేయాలి. వానితోపాటు ఊరేగింపు నడుపుతూ ఉన్న ప్పుడు ప్రత్యేకంగా ఈక్రింది విషయాలు గుర్తించాలి.

1. బ్యాండు ఉన్నప్పుడు, అది సాగుతూ ఉన్నప్పుడు, నినాదాలు ఇవ్వకూడదు.

2. అర్థములేని బ్యాండు ఉండడానికన్న లేకుండా పోవడము మేలు.

3. నినాదాలు, ప్రజలకు సంబంధించినవిగను, ఆ ఊరే గింపుకు సంబంధించినవిగను ఉండాలి.

4. నినాదాలు చాల తక్కువగా ఉండాలి. నాలుగైదు కన్న ఎక్కువ ఉండరాదు. ఉంటే ప్రజలందరు అందుకోవ డము కష్టము.

5. నినాదాలు దేనితరువాత దేనిని ఇవ్వాలో, ఒక్కొక నినాదము ఎన్ని పర్యాయాలు పల్కిన పిదపనే మరియొక నినాదానికి పోవాలో ముందుగనే నిర్ణయించుకోవాలి.

6. నినాదాలు ఇచ్చేవారు, పాటలు పాడేవారు, ముందుగనే నిర్ణయించుకోవాలి. పాటలుకూడ ఏయేపాటలు, ఏవరుసన పాడాలో నిర్ణయించుకోవాలి.

7. ఊరేగింపు చిన్నదైనచో, నినాదాలిచ్చే మనిషి అదేవిధంగా పాటలుపాడే మనిషి, మధ్యఉండాలి.

8. పెద్దదియైనచో నలుగు రైదుగురిని, ఎంతమంది కావలసివస్తే అంతమందిని, మొదలునుండి చివరవరకు తగునంత దూరములో ఉంచాలి.

ఈ ఏర్పాటులవల్ల నినాదముగాని, పాటగాని ఒకటే అందరూ ఒకేపర్యాయము కలసి పలకడము సాధ్యమవుతుంది.

9. ఊరేగింపు నడుస్తూఉంటే, మధ్య దానిని చీల్చుకుంటూ ఎవరూ పోకుండునట్లు చూడాలి.

10. పనినంతా సమన్వయించు కొనుటకు ఒక వ్యక్తిని ప్రత్యేకించాలి. ఊరేగింపు జరుగునప్పుడు, సామాన్యముగా చాలమంది వాలంటియర్లు ఉందురు గాబట్టి, వాలంటియర్లను లైనులో నడచు ప్రజలకు యిరుప్రక్కల అంచలుగా ఏర్పాటుచేయాలి. పైన ఒక్క ఆర్గనైజరు-బాధ్యతైన మనిషి సూపర్‌వైజ్ చేస్తూ ఉండాలి, అలా లేనియెడల సామాన్యముగా గందరగోళం ఏర్పడుతుంది.

## వివిధ సంస్థల ఆఫీసులను ఏ విధంగా ఉంచాలి.

I ప్రతి ప్రజా సంఘము ఈ క్రింది ఫైల్సు ఉంచుకోవాలి.



1. సర్వ సాధారణ ఉత్తర ప్రత్యుత్తరములు కోసం.

2. తన అధీన సంఘములకు ఒక్కొక్క దానికి ఒక్కొక్క ఫైలు:— ఉత్తర ప్రత్యుత్తరములకు.

3. తన అధీన సంఘములకు ఒక్కొక్క ఫైలు: (రిపోర్టులకు, కరపత్రములకు).

4. పై సంఘముతోటి ఉత్తర ప్రత్యుత్తరముల కోసం.

5. క్రింది సంఘములకు తాను పంపు సర్క్యులర్లకు. ఒక ఫైలు.

6. పై సంఘములనుండి వచ్చు సర్క్యులర్లకు.

7. పై సంఘానికి తాను పంపు నివేదికలకు.

8. తనకు సంబంధించిన విషయములను గూర్చి పేపరు కట్టింగ్సుకు.

9. వోచర్లకు.

10. తాను తెప్పించే వార, మాస పత్రికలకు ఒక్కొక్కదానికి ఒక్కొక్క ఫైలు.

II మినిట్సు పుస్తకము: దీనిలో ఎప్పుడు సంఘ కార్యనిర్వాహక వర్గము గాని, సంఘ సామాన్య సభ గాని జరిగినపుడు వచ్చిన సభ్యుల సంతకము తీసుకొని, ఆ మీటింగులో జరిగిన విషయం అంతా క్లుప్తముగా వ్రాయాలి. యితరులకు తెలియకూడనివి, చర్చకు అప్రస్తుతమైన బాతాఖానీ గాని, ప్లానులు గాని దీనిలో వ్రాయకూడదు. తీర్మానములు, సవరణలు పూర్తిగా ఉండాలి.

III. జమా ఖర్చు పుస్తకము:— దేని కెంతెంత ఖర్చుపెట్టిందీ పూర్తి వివరాలతో, ఒక్కొక్క దానికి ఓచరుతో సహా ఉంచాలి.

IV. ఆఫీసులో మామూలుగ ఉంచవలసిన సామానులు:—

1. తెల్ల కాగితాలు, కలము, సిరా, పెన్సిల్సు.

2. కవరులు.

3. దారము, జిగురు, కత్తి, కత్తెర.

4. పిన్నులు—క్లిప్పులు.

5. పంచింగ్ మిషన్.

6. బల్ల, కుర్చీ.

7. ఒక అల్మేరా గాని, పెట్టె గాని.

V. 1. వచ్చిన ప్రతి జాబుకు తక్షణము జవాబు వ్రాయాలి.

2. సకాలానికి రిపోర్టులు పంపాలి, రిపోర్టులు తెప్పించుకోవాలి.

3. వచ్చిన కాగితాలన్నీ అ యా ఫైల్సులో ఎప్పటికప్పుడు పెట్టివేయాలి

VI. సోషలిస్టు పార్టీ ప్రజా సంఘానికి కావలసి ఫైల్సే కాక ఈ క్రింది ఫైల్సు కూడా ఉంచుకోవాలి.

1. విద్యార్థి సంఘాలు.

2. యువజన సంఘాలు.

3. స్త్రీ సంఘాలు.

4. కార్మిక సంఘాలు.

5. రైతు సంఘాలు.

6. కాంగ్రెసు.

## సభలలో ఉపన్యాసాల ధోరణి.

1. ఏ విషయాన్ని గూర్చి మాట్లాడవలసి యున్నదో దానిని గూర్చి ముందుగ నోట్సు వ్రాసి యుంచుకోవాలి.

2. విషయాన్ని వదలి అప్రస్తుత విషయాలను గురించి మాట్లాడకూడదు.



3. వచ్చిన ప్రజ ఏతరగతికి చెందియున్నారో గమనించి భాషను ఆ విధంగా ఉపయోగించాలి.

4. ఉపన్యాసము క్లుప్తముగ, ఇచ్చిన కాలములో, అధ్యక్షునిచే పదేపదే కూర్చొనమని అనిపించుకొనక పూర్తి చేయాలి.

5. సభలోనుండి ప్రజలు లేచిపోసాగితే, దాదాపు వెంటనే ఉపన్యాసము ముగించమని సభికుల చిహ్నముగా గుర్తించి, ముగించాలి.

## ప్రజలలో ఏవిధంగా పనిచేయాలి?

1. ప్రజలయొక్క అభివృద్ధి ననుసరించి మన పరిచయము ననుసరించి, మనము పని చేయువలసి ఉంటుంది.

2. ప్రజా సామాన్యముపై పలుకుబడిగల సంస్థలు, ఎంత అభివృద్ధికి అడ్డంకులైనను వానిలో పని గావించడానికి మనము తయారుకావాలి. అట్టిసంఘాలలో మనము చేరజాలక పోయినా, మన పలుకుబడిలో ఉండే వ్యక్తులను ఆసంఘములలో పనిచేయడానికి వదిలివేయాలి.

3. ప్రజాసామాన్యము, ఒక వ్యక్తినిగాని, ఒక సిద్ధాంతాన్నిగాన్ని మహా పూజ్యభావముతో చూస్తూ ఉన్నప్పుడు, ఆ వ్యక్తినిగాని, ఆ సిద్ధాంతాన్నిగాని ప్రత్యక్షంగా ఎదుర్కోవడము, తూలనాడడము పొరపాటు.

ఆ వ్యక్తియొక్క ఆ సిద్ధాంతంయొక్క వివిధ చర్యలవలన కలిగిన నష్టాలు, కలిగేనష్టాలు, నీ ఉద్దేశము ఏమిటో వివరించి చెప్పవచ్చు. అంతేగాని ఆవ్యక్తి ఏ ఉద్దేశంలో ఆవిధంగా ప్రవర్తించేది, నీవు నమ్మినా బయటికి ముఖ్యంగా అతనిని నమ్మే ప్రజలలో చెప్పకూడదు. కాని అతని ఉద్దేశమేమైనా ఆపద్ధతివలన కలిగే నష్టము మాత్రము చెప్పక తప్పదు

4. ప్రజలమధ్య పనిచేయడానికి ఆరంభించేటప్పుడు. ముందు వారి పరిస్థితులేమిటో రోజూరోజూ వారి కష్టాలేమిటో తెలుసుకోవాలి. వారు వెంటనే వారి రోజురోజు ఇక్కట్టులను పోగొట్టుకోడానికి ఏమి కావాలంటున్నారో తెలుసుకోవాలి. ఆ కోర్కెలను స్పష్టముగా వ్యక్తీకరించి, వానిని పొందడానికి మార్గాలు సూచించాలి.

## రైతు సంఘాలలో.

ప్రతి గ్రామములోను, కనీసము మేనేజ్మెంటైనా చేసుకొనే రైతును రైతు సంఘ సభ్యునిగా చేర్చుకోవచ్చును. నిగా మనిషి (తల మనిషి)ని పెట్టి వ్యవసాయము చేయించేరైతు, కౌలుకిచ్చి ఊరక ఉండే రైతునుమాత్రము, రైతు సంఘ ఉద్దేశములను, కార్య ప్రణాళికను అంగీకరించి అమలులో ఉంచడానికి పూనుకుంటే తప్ప చేర్చుకోకూడదు.

గ్రామములో రైతులమధ్య రైతులకు అనేక తగాదాలు వస్తూ ఉంటాయి. వాని నన్నింటిని రైతు సంఘమే తీర్చాలి.

1. ఓవర్సీయర్లకు లంచాలివ్వనిదే నీళ్లు వదలక పోవడము,

2. ధనిక రైతులకు ముందు నీళ్ళుపెట్టుకోడానికి దిలి పిదప బీద రైతులు పెట్టుకోడానికి వదలడము,

3. కాలువగట్టలు పచ్చికకోసం వేలాలు వేయడము, పశువులు వెళ్లితే ఓవర్సీయరుకు లంచాలు,

4. పశువులను బందిలిదొడ్డికి తోలడము

5. పోలీసులకు లంచాలు

6. రిజిస్ట్రేషను ఆఫీసులో కలిగే ఇబ్బందులు

7. కరణాలు గావించే అక్రమాలు

8. కాలువ మరమ్మతులు

9. పెద్ద రైతులకు పెట్టిచేయడము



10. పన్నులబాధ: ప్రభుత్వపువి, పంచాయితీ బోర్డువి.

11. పెనాల్టీలు

12. పశువులకు మేత సదుపాయాలు

13. పాఠశాలలలో బిడ్డలకు చదువు చెప్పే ఏర్పాట్లు

14. గ్రంథాలయాలు

15. పంటలు, ధరలు పడిపోవడము

16. సహకార పద్ధతిని దుకాణాలను ఏర్పరచడము

17. పంటలకు, పశువులకు, తోటలకు తెగుళ్ళు- దానికి నివారణోపాయాలు

18. మంచి విత్తనములు, ఎరువులు

19. నూతనమైన అభివృద్ధి కరములైన వ్యవసాయ పనిముట్లు

20. ఆస్పత్రులు,(ఆయుర్వేద, అల్లోపతి,)పశువ్యాధులు వాటికి సౌకర్యములు, రూరల్ డిస్పెన్సరీలలో జరిగే లోపాలు

21. ఈ ఉద్యోగస్థులకు సకాలానికి జీతాలు ముట్టక పోవడము

22. నీటి వసతులు

23. మంచినీటి బావులు, చెరువులు

24. గ్రామములోని మురుగునీరు పోవు ఏర్పాట్లు

25. ప్రథమ చికిత్సకు ఏర్పాటులు

26. రహదారి సౌకర్యాలు

27. తపాలా సౌకర్యాలు

28. అప్పులు, చౌకవడ్డీకి దొరికేటట్లు చేయడము

29. చేతిమగ్గాలు మొదలగు వృత్తివారికి పరికరాలు. పని దొరికేటట్లు చూడడము

30. గ్రామములోకి తయారైన వస్తువులకు మార్కెట్లు. రైతులకు, గ్రామములోని ప్రజాసామాన్యానికి కావలసిన, ఈ చిన్న సదుపాయాలకోసం స్థానిక సంఘాలు పనిచేస్తూ రావాలి.

మొదట ఉత్తర ప్రత్యుత్తరాలు, పిటీషనులు, రాయబారాలు, అప్పటికి లొంగకపోతే పైసంఘాల సహాయముతో తీవ్ర ఆందోళన ఆరంభించాలి. అప్పటికి దిగిరాకపోతే ప్రజలు ఈ కష్టాలను పోగొట్టడానికి హక్కు తమకున్నట్లే తలచి పని చేయాలి.

కొలది గ్రామాలకు ఒక్కరైనా పూర్తిగా తనకాలాన్నంతా వినియోగించే వ్యక్తియుంటే ఈపనులన్నీ కొంత వరకు చూడ సాధ్యమగుతుంది. ప్రతి గ్రామములో రైతుల మధ్య, వ్యవసాయ కూలీలమధ్య, స్త్రీలలో ప్రత్యేకంగా పని చేయడానికి ఒక్కొక్కరు రావాలసి యుంటుంది.

ఈ వ్యక్తులు సంవత్సర పర్యంతము చాల తరచుజరిగే దినోత్సవాలు, సభలు, ఊరేగింపులు జరుపుతూ రైతులకును, గ్రామవాసులను వానిలో పాల్గొనేటట్లు, వానియొక్క అవసరత ప్రపంచ పరిణామము, దేశములో జరిగే ప్రతిఘటనయొక్క ప్రాముఖ్యత తెలియజేయాలి. దీనికి ప్రతి గ్రామములో పత్రికా పఠనముచేసి చెప్పడమేగాక ముందుకు వచ్చే యువకులకు, వ్యక్తులకు అధ్యయన తరగతులు కూడా ఏర్పరచాలి.

## వ్యవసాయకూలీలలో.

కులభేదాలు పాటించక, తమ జీవితాని కోసం, జీతానికి పని చేసే ప్రతి వ్యక్తినీ కూలీల సంఘాలలో చేర్చాలి.

ముందు సంఘము రానిదే వారి కష్టాలు పోగొట్టడానికి పూనుకోకూడదని అనుకొనకూడదు. వారి కష్టాలను పోగొట్టడానికి ప్రయత్నిస్తూ, సంఘాలు కూడ ఏర్పాటు చేయాలి.

వ్యవసాయ కూలీలకు, రైతులకు సామరస్యము కుదిర్చి, బ్రిటిషు ప్రభుత్వముతో ఢీకొనేటట్లు చూడాలి. దీనికి మార్గము. వ్యవసాయ కూలీల కనీసపు కోర్కెలను రైతులు



పాటించి, వానిని గౌరవముగా చూడడము. తమ స్థితి కూడ వారికి తెలియజేయడము. వారి హీనస్థితి తాము కారకులము గామని, ప్రభుత్వమని తమ పనుల ద్వారా రుజువు చేయాలి.

1. వ్యవసాయ కూలీలకు పరిమిత గంటలు. (8 గంటలు రోజుకు)
2. ఎక్కువ గంటలు పని చేస్తే, ఎక్కువ కూలీ.
3. పిచ్చ కొలత పాత్రలు మాని ఖరా కొలతపాత్రలు.
4. కనీసపు కూలి. కనీసపు జీతము.
5. ప్రతి వారము జీతము.
6. సంవత్సరానికి ఒక నెల అయినా అత్యవసర సెలవు.
7. ప్రతి అమావాస్య సెలవు.
8. వెట్టి చేయించకుండటము.
9. వారు నివసించడానికి ఇండ్లు:— దానికి కావలసిన స్థలము.
10. బంజరు భూముల (శివారు భూముల) ఇప్పించడము.
11. గ్రామస్థులతోపాటు తదితర సౌకర్యాలు.

## స్త్రీలలో.

స్త్రీల కష్టాలను గూర్చి జోక్యము కలిగించుకోవాలి.

1. బాల్య వివాహముల జరుగనీయకుండడము.
2. వితంతు వివాహములు.
3. విడాకుల హక్కు.
4. వారసత్వపు హక్కు.
5. పరదా (ఘోషా) లేకుండ చేయుటము.
6. ఇంటిలో నిజమైన స్వాతంత్ర్యము.

7. ఎక్కువ విద్యాభ్యాసము.

8. పురుషులతోపాటు అన్ని విషయాలందు సమాన హక్కులు, సమాన బాధ్యత కూడా ఉండాలి.

## యువజనులలో.

రైతులనుండి, వ్యవసాయ కూలీలనుండి, స్త్రీలనుండి, 25 సంవత్సరములకు లోబడి వయస్సు గల వారికిని ప్రత్యేకంగా తరిఫీదు, శిక్షణ ఇవ్వడానికి, ఈ సంఘాలు ఉపయోగించాలి. అందుచే వీనిలో ఎక్కువ అధ్యయన తరగతులకు, మిలిటరీ తరిఫీదుకు స్థాన మియ్యాలి. యువజనుల మానసిక దృక్పథా న్ననుసరించి, ఆటలు, పోటీలు, క్రొత్త క్రొత్త సంఘాలకు ప్రయాణాలు:—దీనిని బట్టి వీరి తరిఫీదు ఎక్కువ ఆకర్షణీయముగ జేయవచ్చును.

యువజన సంఘాలను రాజకీయ పార్టీగా చేయకూడదు. కాని యువజనులు రాజకీయాలలో పాల్గొనడానికి కావలసిన శిక్షణ అంతా ఇవ్వాలి. ఇష్టమున్న యువకులు, తమ కిష్టము వచ్చిన సంస్థలో పని చేయడానికి పూనుకొనేటట్లు ప్రయత్నించాలి.

★ ★ ★

ప్రతి గ్రామములో రైతు సంఘ ముండాలి. ఇట్టి గ్రామ రైతు సంఘా లన్నీ తాలూకా సంఘాలు గాను, ఆ తాలూకా సంఘాలు జిల్లా సంఘాలు రాష్ట్ర సంఘాలు గాను, రాష్ట్ర సంఘాలు అఖిల భారత సంఘాలు గాను ఏర్పడాలి. అట్లే స్త్రీల సంఘాలు, అట్లే యువజన సంఘాలు.

ప్రతి సంఘము, తన సభ్యుల అభివృద్ధికి అధ్యయన తరగతుల నేర్పరచాలి.



## విద్యార్థులలో.

హైస్కూలు విద్యార్థుల కందరికీ ఒక యూనియను ఉండాలి. కాలేజి విద్యార్థుల కందరికీ ఒక యూనియను ఉండాలి. ప్రతి హైస్కూలుకు ఒక యూనియను, ప్రతి కాలేజీకి ఒక యూనియను ఉండాలి. ప్రతి కాలేజీలోను, ప్రతి హైస్కూలులోను, ప్రతి తరగతికీ ఒక చిన్న కమిటీ ఎన్నుకోబడింది, ఉండాలి. ఒక పట్టణములోని యూనియను లన్నీ కలసి పట్టణ సంఘముగా ఏర్పడాలి. ఇందులో కాలేజీ యూనియను, హైస్కూలు యూనియనులు రెండూ ఉండాలి. ఇట్టి యూనియను లన్నీ కలసి, రాష్ట్ర యూనియన్‌గా ఏర్పడుతాయి.

విద్యార్థి సంఘాలు, తమ హక్కుల కోసము పోట్లాడడమే గాక, విద్యార్థులలో

1. శిక్షణ.

2. చదవడానికి ఆసక్తి.

3. ఒండొరులయెడ, నిస్సహాయులయెడ, పీడితులయెడ సానుభూతి, పరస్పర సహాయము, గౌరవము కనబరచడము. (మాటలలోనూ, చేతలలోనూ.)

4. ఉపాధ్యాయులు, అధికారులు నేడు మన మీద గావించే అధికారాన్ని పోగొట్టి అవసరమైన చర్యలు, తామే తీసుకోడము.

ఇట్టి గుణాలు అలవడేటట్లు, పని చేయ పూనుకోవాలి. తమ సలహాలను, ఉపాధ్యాయులు మన్నించేటట్లు చూడాలి. ఉపాధ్యాయులు తమ సలహాలు ప్రమాదకరములని తలచినచో తమకు నచ్చ జెప్పాలే గాని అధికారము చెలాయించకూడదు.

విద్యార్థులు సమ్మెలు ప్రకటించడములో కార్మికులకన్న ఎక్కువ జాగరూకతతో ఉండాలి. కార్మికులు తమ పరిస్థితులు దుర్భరములైనప్పుడు విధిలేక సమ్మెకు పూనుకుంటారు.

కొన్ని సమయాలలో రాజకీయాలలో పాల్గొనడానికి చేస్తారు. విద్యార్థులు కూడ వారి ననుకరించవచ్చును. కాని సమ్మె చేస్తే తమ కోర్కె లెట్టివైనను సాధించ వచ్చునని గాని, సమ్మె చేయకపోతే తాము తీవ్రవాదులము కామను భావముతోగాని సమ్మెలు చేయరాదు.

## పారిశ్రామిక కార్మికసంఘాలలో.

రైతుల మధ్య పని చేసే టప్పుడు, ఎంత జాగరూకతతో చేయాలో వీరిలో కూడ అంత జాగరూకతతోనే ప్రవర్తించాలి. సంవత్సర చందాల కన్న నెల చందాలు వసూలు చేయడము చాల అవసరము.

పారిశ్రామిక కార్మికులను రెండు రకాలుగా సంఘటించవలసి యుంటుంది. వారి పరిశ్రమ ననుసరించి, వారు నివసించు స్థలాన్ని బట్టి.

బెజవాడలో ఒక ప్రెస్సులో పనిచేయువ్యక్తి బెజవాడ ప్రెసు వర్కర్సు యూనియనులో సభ్యుడై ఉంటాడు. బెజవాడలో అనేక ప్రెస్సులున్నాయి. కాబట్టి ఆ యూనియను ప్రతి ప్రెస్సుకు ఒక కమిటీని ఏర్పరుస్తుంది. ఇదే రకంగా ఆంధ్రరాష్ట్రములోని ప్రెస్సు వర్కర్సుల యూనియనులన్నీ కలసి ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కరుల యూనియనుగాను, భారతదేశములోని ప్రెస్ వర్కరుల యూనియనులన్నీ కలసి భారతదేశ ప్రెస్ వర్కరుల ఫెడరేషనుగను ఏర్పడును. కాని బెజవాడలోఉన్న రైల్వే వర్కర్ల యూనియను, పి, డబ్ల్యు. డి. కార్మిక సంఘము, మ్యునిసిపల్ వర్కరుల సంఘము ఇవన్నీ కలసి బెజవాడ కార్మిక సంఘము అని ఏర్పడాలి. అదేవిధంగా మద్రాసు రాష్ట్రమున, వివిధ పరిశ్రమలలో, వివిధ స్థలాలలోనున్న యూనియనులన్నీ కలసి మద్రాసు కార్మిక సంఘముల



ఫెడరేషనుగా ఏర్పడుతాయి. అట్లే భారత దేశములోనున్న కార్మిక సంఘాలన్నీ అఖిలభారత ట్రేడు యూనియను కాంగ్రెసులో చేరుతాయి.

పట్టణములందు ఒక పరిశ్రమలో, ఒకే ప్రెస్సులో పని చేయు కార్మికులు పట్టణములో వివిధ ప్రాంతాలలో నివసించుచుండు ఆ కార్మికులకు యజమానికి మధ్యవున్న సమస్యలలోనేగాక, తతిమ్మా అనగా మునిసిపల్ సమస్యలలో, పట్టణ కార్మిక ఫెడరేషను శ్రద్ధ తీసుకోవాలి. ప్రత్యేకించి ఆంధ్రదేశమందలి పట్టణాలలో ఈ అవుసరమున్నది.

కార్మికుల కష్టాలు, వారి కోర్కెలు, మూడవ ప్రచురణములో కొంతవరకు తెలియజేయబడ్డాయి. వీనికోసము మెట్లు మెట్టుగా అర్జీలతో ప్రారంభించి సమ్మె వరకు వెళ్ళాలి. సమ్మెలు గావించేటప్పుడు గాని, అంతకు ముందుగాని, జరిగినది జరిగినట్లు కార్మికులకు తెలియజేస్తూ తదుపరి నీవేమి చేయదలచుకొంది, చేయవలసినదీ, కార్మికులకు తెలియజేయాలి. వారి అభిప్రాయము తెలిసికొని వారి సంసిద్ధత ననుసరించి ముందుకు సాగుతూ ఉండాలి. అనేక సార్లు కార్మికులు సమ్మెల చేయకుండునట్లు మనము చూడవలసి యుంటుంది. సమ్మె చేయడము వలన, తప్పక ఓటమి, తదుపరి కార్మిక లోకములో నిరుత్సాహము, వెనక్కి పోవడము జరుగుతాయనుకొన్నప్పుడు, మరి కొంతకాలము వేచియున్నచో, జయించడానికి, కార్మిక సంఘటన ముందుకు తీసుకపోడానికి అవకాశాలు గలిగే సూచనలున్నచో సమ్మెను తాత్కాలికంగా ఆపు చేయవలసియుంటుంది. అట్లే సమ్మె ఆరంభమైన పిదప, గెలువడానికి అవకాశాలు లేనప్పుడు, వచ్చినమటుకు తృప్తిచెంది రాజీ తయారు చేయాలని యుంటుంది. పూర్తిగా ఓడిపోయే పరిస్థితులలో కూడ కొన్ని పర్యాయాలు

మనము సమ్మెను మానివేయమని కార్మికులకు సూచన గావిస్తూ దాని ఆవశ్యకత వారికి తెలియజేయాలి.

## నివేదికల నేవిధంగా తయారు చేయాలి.

(a) ఉత్సవముల యొక్క, సభల యొక్క, కాన్ఫరెన్సులయొక్క నివేదికలు.

1. వీనిని ఏర్పాటు గావించడానికి చేసిన ప్రయత్నాలు ఎంత డబ్బు ఖర్చయిందీ, ఎలా వసూలు చేసిందీ కూడ తెలియజేయాలి. (ఈ కరపత్రములో చేసిన సూచనల ప్రకారము ఎంతవరకు చేసినది తెలియచేయ వలయును.)

2. సభకు ఎంతమంది ప్రజలు వచ్చారు. ఏయే తరగతులకు చెందినవారు వచ్చారు.

3. ఉపన్యాసకుల ధోరణి, ఉపన్యాసాలు ఏవిధంగా ఉండినవి? నీ అభిప్రాయమేమి? ప్రజలలో వివిధ తరగతులు వారేమనుకొను చున్నారు.

4. నీ అభిప్రాయములో ఉపన్యాసకులు గావించిన లోపములు, వీనిని సవరించడానికి పార్టీ ఎట్టి చర్యలు తీసుకుందీ.

(b) సమ్మెను గూర్చిగాని, రైతు పోరాటము గూర్చిగాని, ఒకానొక ఘటనను గూర్చిగాని

1. రైతుల యొక్కగాని, కూలీలయొక్కగాని కష్టాలేమిటి?

2, ఆ కష్టాలెంతకాలము నుండి వస్తూ ఉన్నాయి?

3. ఆకష్టాలు రావడానికి ఆ రైతుల యొక్క, కూలీల యొక్క ఆర్థిక పరిస్థితి యేమి? వారి నివేధించే వారి ఆర్థిక పరిస్థితి యేమి?



4. సమ్మె రూపమునగాని, రైతు పోరాట రూపమున గాని, తీసుకోక పూర్వము ఈ కష్టాలను తొలిగించడానికి ఏమేమి చర్యలు ఇరుపక్షాలు తీసుకున్నాయి?

5. పోరాటము రోజుకు రోజుకు ఏవిధంగా సాగుతూ ఉంది?

6. పోలీసుల, ఉద్యోగస్థుల చర్యలు: వాటిని ఏవిధంగా ఎదుర్కొంటున్నారు?

7. ప్రజాసామాన్యము యొక్క, తదితర సంస్థల యొక్క, కాంగ్రెసుయొక్క వైఖరియేమి?

8. ఈ పోరాటాన్ని గూర్చి పత్రికలో తగిన ఆందోళన సాగిస్తున్నారా?

9. తాత్కాలికపు ఒడంబడికలుగాని, రాజీగాని కుదిరితే, ఏవిధంగా కుదిరిందీ, ఎవరు కుదిర్చిందీ?

10 రైతు కమిటీలు, సమ్మె కమిటీలు (Strike Committees) ఈ పోరాటాన్ని నడిపినవా? నడిపితే రాజీకూడ అవిమేనా తెచ్చినవి? ఈ రాజీని కార్మికులుగాని, రైతులుగాని అంగీకరించిరా?

11. రాజీ షరతుల నేవిధంగా యజమానులు ఆచరణలో పెట్టుతున్నారు?

12. ఆచరణలో పెట్టించడానికి ఎట్టి చర్యలు కార్మికులవలంబిస్తున్నారు?

13. పోరాటానికి ఆర్థిక సహాయము?

14. ఈ పోరాటము వలన సంఘములో సభ్యత్వము ఎలా మారింది?

15. భవిష్యత్తున ఏమి చేయదలచుకొందీ దానికి అడ్డంకులు?

16. సమ్మెలో, పోరాటములో గావించిన లోటుపాటులు: సమ్మెమీద దాని ఫలితాలు: వానిని అతిక్రమించడానికి, అట్టి లోపాలు తిరిగి రాకుండడానికి తీసికొనిన చర్యలు.

17. రాజకీయ ప్రబోధము. రాజకీయ చైతన్యము ఎంతవరకు జరిగిందీ, వచ్చిందీ?

18. పార్టీ బలపడిందీ, లేనిదీ

(c) ప్రతివ్యక్తి తను గావించిన పనినిగురించి ఏవిధంగా నివేదిక వ్రాయాలి?

ప్రతి సభ్యుడూ ఒక గ్రామములో ఈక్రింది పనులు గావించడానికి అవకాశ ముంటుంది.

1. రైతుల మధ్యగాని. కూలీల మధ్యగాని, వృత్తిదారుల మధ్యగాని, యువజనుల మధ్య, స్త్రీలలో సంఘాలు ఏర్పరచడము

2. పై సంఘాలయొక్క కరపత్రాలు, పంచిపెట్టడము

3. పార్టీ పత్రిక, పుస్తకాలు అమ్మడము

4. పత్రిక చదివి, ప్రపంచ రాజకీయాలు, దేశరాజకీయాలను ప్రజలకు తెలియజేయడము

5. సభలను ఏర్పాటు చేయడము

6. పార్టీకోసంగాని, సంఘాలకోసంగాని డబ్బువసూలు చేయడము

7. అధ్యయన తరగతులు తీసికోవడము

8. రాత్రి పాఠశాలలు

9. కార్మికులకు, బీద ప్రజాసామాన్యము లాభంకై సహకార వస్తు విక్రయ సంఘాలు మొదలగునవి స్థాపించడము. వానిలో పని చేయడము

10. దినోత్సవములను జరుపడము

తాను ఈపనులలో ఏవి చెస్తున్నదీ దానిమూలంగా ప్రజలలోవచ్చే రాజకీయ చైతన్యం, వివిధ తరగతులలో వచ్చే మార్పు, చైతన్యం; వివిధ సంఘాలలో సభ్యత్వము ఎక్కువయిందీ, లేనిదీ; ఈపనులన్నీ చేస్తూ ఉన్నప్పుడు తాను ఎదుర్కోవలసిన కష్టాలు



1. కులాలు ఏవిధంగా అడ్డువచ్చేది

2. మతము ఏవిధంగా అడ్డువచ్చేది

3. షాహుకార్లు భూస్వాములు ఏవిధంగా అడ్డుతగిలేది

4. ఆర్థిక కష్టాలేవిధంగా అడ్డుతగిలేది

5. గ్రామములోని ప్రజలయొక్క అలవాటు లేవిధంగా అడ్డుతగిలేది

6. గ్రామములోని వివిధ తరగతుల కుండే పరస్పర సంబంధము ఏవిధంగా అడ్డుతగిలేది

7. ఈ అడ్డంకులను పోగొట్టడానికి తానేమిచేసింది

8. పోలీసుల మూలంగా, ప్రభుత్వపు టుద్యోగుల మూలంగా ఎట్టి అడ్డంకు వచ్చేది; వానిని ఏవిధంగా ఎదుర్కొంటూ ఉండేది తెలియజేయాలి. ప్రజలయొక్క సందేహాలను ఎంతవరకు తాను తీర్చగలిగిందీ వ్రాయాలి.

రిపోర్టులో, క్రొత్తగా తానెవరి నెవరిని కలసి కుంటున్నదీ - ఏయే క్రొత్త పని ఆరంభించ బోవునదీ ముందుగ తెలియజేయ నవసరములేదు.

తాను చేసిన పని కొంతవరకు ఫలించిన పిదప, పైన వ్రాసిన అడ్డంకు లే విధంగాను తన పనికి పూర్తిగా నష్టము రావని ధైర్యము వచ్చినప్పుడే నివేదికలో ఆ విషయాలు రాయాలి.

మామూలుగ తాను కలసి పనిచేస్తూ ఉన్న వ్యక్తుల పేర్లేమి వ్రాయకయే, తన నివేదికను పూర్తి చేయాలి. పేరు వ్రాయనిదే నివేదిక అర్థము కానప్పుడు మాత్రం పేరు వ్రాయవలసి యుంటుంది.

తానొక సభను ఏర్పాటుచేసినా, లేక సమ్మెలో గాని, ఏదైన ఘటనలో గాని పాల్గొనిన వానిని గూర్చి, నివేదికలను, ఈ పుస్తకములో సూచించిన విధానాన తయారుచేసి ఎప్పటికప్పుడు పంపాలి.

తన సంఘము యొక్క నిర్ణయాలను గూర్చి, పత్రికల గూర్చి, కరపత్రాల గూర్చి తానే మనుకొన్నదీ, ప్రజలేమి అనుకొన్నదీ వెంటనే తన సంఘానికి వ్రాయవలయును.

(d) ఒక సంఘము ఏ విధంగా రిపోర్టు పంపాలి:—

1. ఎంతమంది సభ్యులున్నారు?

2. చందా ఎంత, నెలచందా లేక సంవత్సర చందా?

3. ఎంతమంది సరిగా చందా చెల్లించుచున్నారు?

4. గత వత్సరమున్న సభ్యులలో ఎంతమంది సభ్యులు ఈ సంవత్సరము పోయారు? కారణాలు?

5. ఎంతమంది క్రొత్త సభ్యులు చేరారు? చేరడానికి చేసిన ప్రయత్నాలు; దాని ఫలితాలు.

6. ఎన్ని శాఖలున్నవి?

7. ఎన్ని శాఖలు సకాలమునకు రిపోర్టులు పంపుతూ ఉన్నవి.

8. ఎన్ని శాఖలకు ఆఫీసులున్నవి? పనిచేసేవి ఎన్ని? ఆఫీసులను ఉంచేరీతి సరిగా ఉన్నదా? ఎలా ఉన్నదీ?

9. శాఖల పని జయప్రదంగా, ఇంకను విరివిగా సాగించడానికి సంఘము ఏమి ప్రయత్నాలు చేసింది? ప్రయత్నాలలో

1, సర్క్యులరుల మూలంగా సలహాలు

2. కరపత్రాల మూలంగా ప్రచారము, సలహాలు

3. పై సంఘము నుండి ప్రత్యేక ఆర్గనైజరులను, ప్రచారకులను, ఆందోళకులను పంపినది

10. శాఖలు తమ పనులకు డబ్బు ఏవిధంగా ప్రోగు చేసుకొనేది

11. సంఘానికి శాఖలేమైనా డబ్బు పంపించాయా?



12. తమ సంఘ సభ్యుల యొక్క గాని, తమ వృత్తిలోని వారియొక్క గాని కష్టాలను దేనినైనా పోగొట్టిందా? పోగొట్టడానికి ఏమేమి ప్రయత్నాలు జరిపిందీ, జరుపుతూ ఉండేదీ.

రిపోర్టు పంపే సమయానికి, ఎంతమంది వ్యక్తుల ప్రత్యేక కష్టాలను గూర్చి ఉత్తర ప్రత్యుత్తరములు అధికారులతో జరుపుతూ ఉండేది

13. ఈ ప్రత్యేక కష్టాలలో ఏమైన విలక్షణమైనవి సర్వ సాధారణమైనవి, ఉన్నవా? అవియేవి?

14. జరిపిన సమ్మెలు, ఇతర పోరాటాలు. వీనిని గూర్చి పూర్తి నివేదికలు. వీని మూలంగా ఏ విధంగా మార్పు చెందినదీ.

15. సంఘ సభ్యుల యొక్క జ్ఞానాన్ని చైతన్యాన్ని (రాజకీయ, వర్గ చైతన్యాలను రెండునూ) పెంపొంద జేయడానికి చేసిన ప్రయత్నాలు

1. అధ్యయన తరగతులు: ఎంతమంది వచ్చేది: చర్చల సారాంశము

2. ప్రకటించిన పుస్తకాలు, కరపత్రాలు, వాని అమ్మకము

3, పత్రికల ప్రచురణము అమ్మకము

17. జరిపిన సభలు, కాన్ఫరెన్సులు

17. ఆదాయ వ్యయాలు

(e) పార్టీ ఏ విధంగా రిపోర్టు పంపాలి:—

I. తన సభ్యులలో ఏయే సంఘాలలో పనిచేస్తూ ఉండేది, ఎంతమంది సభ్యులు ఈ క్రింది సంఘాలలో సభ్యులుగా ఉండేది, ఎంతమంది స్థాయి సంఘాలలోను, కార్య నిర్వాహక సంఘములలోను ఉన్నారు?

1. ట్రేడు యూనియనులు. వివిధ వృత్తులకు సంబంధించినవి

2. వ్యవసాయ కూలీ సంఘాలు

3. రైతు సంఘాలు

4. విద్యార్థి సంఘాలు

5. స్త్రీల సంఘాలు

6. యువజన సంఘాలు

7. వాలంటీరు దళాలు

8. కాంగ్రెసు సంఘము.

II. ఈ వివిధ సంఘాలలో పార్టీ సభ్యులు ఏవిధంగా పని చేస్తున్నారు. ఒక్కొక్క సంఘములో పార్టీ సభ్యుల బలము, పలుకుబడి యెంత? పార్టీ సభ్యులు పెట్టిన తీర్మానాలు, కార్యక్రమాన్ని పార్టీ సభ్యులు కానివారేవిధంగా అంగీకరిస్తున్నారు! జరిగే చర్చలు - వాని సారాంశము, ఫలితము, పార్టీ సభ్యుల తీర్మానములను, కార్యక్రమానికి వచ్చిన సవరణలు, పార్టీ సభ్యులే విధంగా, ఎంతవరకు, ఎందుకొరకు, వానిని అంగీకరించిందీ, నిరాకరించిందీ

III. పార్టీ సభ్యులకు, కానివారికి ఈవివిధ సంఘాలలోగల సంబంధము: కలసి పని చేస్తున్నారా? లేక ఒకరితో ఒకరు కలహమాడు కుంటున్నారా? దీని మూలంగా పని ఏవిధంగా ముందుకు పోతున్నదీ, లేక వెనక్కి పోతున్నదీ, కలహములు పోగొట్టుకొని కలసి పనిచేయడానికి చేసిన ప్రయత్నాలు, ఎంతవరకు ఫలించాయి. పూర్తిగా ఫలించడానికి తీసుకోవలసిన చర్యలు.

4. కాంగ్రెసుతో ఉన్న సంబంధాలు

5. ఇతర రాజకీయ పార్టీలతో, మనము ఏయే విషయాలు, వేరే వేరే దృక్పధము, కార్యక్రమము అవలంబించాము. కలసి పనిచేయడానికి చేసిన ప్రయత్నాలు.



6. పార్టీ ప్రకటించిన పుస్తకాలు.

7. పార్టీ తన సిద్ధాంతాలను ప్రచారము గావించడానికి చేసిన ప్రయత్నాలు. ప్రచురణాలు,

పార్టీ ఈ విషయముల గూర్చి నివేదిక వ్రాస్తూ, వివిధ సంఘాల నివేదికలను గూడ క్లుప్తముగా వ్రాయవలసి యుంటుంది. వివిధ సంఘాలు తాముచేసిన పనినిగూర్చి వ్రాస్తే, ఆపనిని చేయించడానికి పార్టీ సభ్యుల బాధ్యత, స్థానము, ఎత్తులు, ప్రయత్నాలు ఏమిటో ప్రతి ఒక విషయమునను వ్రాయాలసి యుంటుంది.

పార్టీలో సభ్యులెంతమంది ఉండేది మొదలగు సభ్యత్వ విషయాలను గూర్చి ఒక సంఘములోని సభ్యులనుగూర్చి అడిగిన విషయాలన్నీ ఇచ్చట వర్తిస్తాయి. వాని కన్నింటికీ పార్టీకూడ జవాబు వ్రాయాలి.

అంటే సంఘాలు ఏయే విషయాలను గూర్చి తన నివేదికలో వ్రాయాలని పైన సూచించామో ఆ విషయాలన్నిటిని గూర్చి కూడ పార్టీ వ్రాయవలసి యుంటుంది.

## అధ్యయన తరగతులు.

ఇందు పూర్తిగా ప్రతి విషయమందును వివరములివ్వక కేవలము ఏయే విషయాలు తెలియజేయాలసి యుంటుందో సంగ్రహంగా వ్రాయబడింది.

I భారతదేశ ట్రేడుయూనియను ఉద్యమము, దాని ఆరంభము. ట్రేడు యూనియను కాంగ్రెసు ఆరంభించడము. సమ్మెలు వృద్ధికావడము. 1926-29 సమ్మెల చరిత్ర. మద్రాసులో బర్మా ఆయిల్ కంపెనీ, దక్షిణ ఇండియా రైల్వే కంపెనీల సమ్మెలు, బొంబాయిలోని మిల్లుకూలీల పోరాటము. తూర్పు ఇండియా రైల్వే కార్మిక సమ్మె. జ్యూటు (కంకత్తా)

సమ్మె. మీరటు కుట్రకేసు. ట్రేడు యూనియను కాంగ్రె
సులో 1929 లోను, 1931 లోని చీలిక. 1935 ఏప్రిల్ రెడ్
ట్రేడు యూనియను కాంగ్రెసుకు, ట్రేడు యూనియను కాం
గ్రెసుమధ్య ఐక్యత. ట్రేడు యూనియను కాంగ్రెసుకు, నేష
నల్ ట్రేడు యూనియనుల ఫెడరేషనుకు మధ్య జాయింటు
లేబరుబోర్డు. 1930 లో జి. ఐ. పి. రైల్వేసమ్మె. 1932 లో
దక్షిణ మహారాష్ట్రి రైల్వే సమ్మె. 1934 లో బొంబాయిలో
జనరల్ స్ట్రయికు. 1937 లో బెంగాలు. నాగపూరు రైల్వే
సమ్మె. 1937 లో కలకత్తా జ్యూటుమిల్లు సమ్మె. కాన్పూ
రులో మిల్లు కార్మికుల సమ్మె. జాయింటు లేబరు బోర్డు.
1938 ఏప్రియల్‌లో నేషనల్ ట్రేడ్ యూనియను ఫెడరేషనుకు
ట్రేడు యూనియను కాంగ్రెసుకు ఐక్యత. 1938 లోని
కాన్పూరు సమ్మె. జాతీయ ఐక్యసంఘటన.

II. కార్మిక చట్టాలు. అఖిల భారత దేశానికి సం
బంధించినవి. ఒక్కొక్క రాష్ట్రానికి సంబంధించినవి. ట్రేడు
యూనియను ఆక్టు, ఫ్యాక్టరీ ఆక్టు, కార్మికులకు నష్టపరిహార
చట్టం(Workmen's compansation Act)
కార్మిక తగాదాల చట్టము- దాని సవరణలు. కార్మిక
జీతముల నిచ్చే చట్టము, దానికివచ్చిన మోడీ సవరణ.
స్టే-యిన్-స్ట్రయికు సవరణలు. విట్లీ కమిషను రిపోర్టు.

కార్మికులకున్న ఈ హక్కులను, సోవియటు యూని
యనులోని కార్మికునికి ఉన్న హక్కులతో పోల్చి చెప్పుము.
(బాగా తెలిసిన వారికి, అన్ని దేశాలతోను పోల్చి చెప్పుము)

III. భారత జాతీయోద్యమ చరిత్ర, 1857 రైతులు
కొంతవరకు సాయముచేస్తూ ఉన్నప్పుడు జమీందారీల పోరా
టము భగ్నము కావడము, 1885 కాంగ్రెసు, 1906 కలకత్తా
కాంగ్రెసు, సావర్కారు, బెంగాలు విభజన, స్వదేశీ ఉద్య
మము, భయోత్పాదకవాదులు (Terrorists) గోపాల



కృష్ణ గోఖలే, తిలకు, 1916 హోమ్‌రూలు ఉద్యమము,
గాంధి యుగము, 1919–22 బార్డోలీ సత్యాగ్రహము, గుం
టూరు జిల్లా పల్నాటి సత్యాగ్రహము, పెదనందిపాడు, వెం
కటగిరి జమీన్ రైతుల తిరుగుబాటు, 1922 లో రంపపితూరి,
అల్లూరు శీతారామరాజు, బర్మా రైతుల తిరుగుబాటు, 1930–
33 లలో జాతీయ పోరాటాలు, లాహోరు కుట్రకేసు, కమ్యూ
నిస్టులు, 1934 కాంగ్రెసు సోషలిస్టుపార్టీ, 1935 లో ఇండియా
ఆక్టు, 1936 లో జాతీయ ఐక్యసంఘటన, 1937 లో కాం
గ్రెసు మంత్రులు.

IV. కమ్యూనిజమంటే ఏమిటి—సోషలిజమంటే
ఏమిటి—ఊహజనిత సోషలిస్టులు నైమను,
ఓవను—కారల్ మార్క్సు, ఎంగిల్సు: వారి
సిద్ధాంతాలు. డైలెక్టికల్ మెటీరియలిజము. (గతి తార్కిక
భౌతికవాదము) — చారిత్రిక భౌతిక వాదము — సమాజము
యొక్క వివిధ దశలు—ప్రాథమిక కమ్యూనిజము- -అధికార
యుత తెగల సమాజము—బానిస (స్లేవ్) యుగము—జమీం
దారీ యుగము—పెట్టుబడిదారీ విధానము—దాని ఉత్పత్తి
విధానము. "విలువ", (Value) "అధిక విలువ"ల గూర్చి
మార్క్సు సిద్ధాంతము—కుటుంబము, వ్యక్తిగత ఆస్తి.
ప్రభుత్వము ఏ విధంగా ఏర్పడ్డాయి—"ప్రభుత్వము" అంటే
దానిని గూర్చి మార్క్సు సిద్ధాంతము—వివిధ రాజ్యాలలో
నేడు ఉండే రాజ్యాంగాలు—వానికి సోవియటు ప్రభుత్వానికి
మధ్యగల భేదాలు—పార్లమెంటుకు, సోవియటుకు గల
భేదాలు—శ్రామిక నియంతృత్వము—పార్టీ—వీనితో వీనిని
గూర్చిన బూర్జువా సిద్ధాంతాలను పోల్చిచూడుము.

V. పరిణామ వాదము (వికాసవాదము)—జీవ శాస్త్ర
ములో వికాసవాదము.

VI. ప్రపంచ కార్మికోద్యమ చరిత్ర:—అ మెరికా.
కార్మిక వర్గము తిరుగుబాటు లేదు—
ఇంగ్లండులోని విప్లవము—1848 జూన్‌లో
ఫ్రెంచి విప్లవము—బాబ్యూఫ్ తిరుగుబాటు—1848లో జర్మనీ విప్లవము-
ఫ్రెంచి శ్రామికుల తిరుగుబాటు—కమ్యూనిస్టు లీగును స్థాపించడము—
బూర్జువా ద్రోహము—(1864-1872)
ప్రథమ అంతర్జాతీయ కార్మిక మహా సంస్థను
స్థాపించము—దానిలో వివిధ గ్రూపులు, ప్రౌఢన్ అను
యాయులు, బకునిన్ యాయులు — 1871 లో పారిస్
కమ్యూన్—1875 జర్మనీ సోషలిస్టు ప్రజాతంత్ర పార్టీ నిర్మా
ణము—గోధా కార్యక్రమము—ఎర్ఫర్టు కార్యక్రమము—
రష్యను సోషలిస్టు ప్రజాతంత్ర పార్టీ—1903 లో చీలిక—
1905 రష్యను విప్లవము—పార్టీలో తగాదా—1917 రష్యను
విప్లవము—సోషలిస్టు పార్టీల చరిత్ర వివిధ దేశాలలో—
జర్మనీలో 1919, 1921, 1923 లో విప్లవ పోరాటాలు—
1930-32 లలో జర్మనీలో నాజీజము, 1933లో—హిట్లరు
రావడము ఇటలీలో 1919-22 కార్మికోద్యమ చరత్ర—1922
ముస్సోలిని ఫాసిజము—ఫ్రాంసులో సోషలిస్టు పార్టీలోనూ,
కార్మిక సంఘాలలోను చీలిక—ఇంగ్లండు 1921 సమ్మెలు—
1926 జనరల్ స్ట్రయిక్—లొకార్నో సంధి పత్రము—జర్మనీ
అప్పులు రద్దు కావడము—1931 లో ఇంగ్లండులో జాతీయ
ప్రభుత్వము ఏర్పడడము—చైనా 1923-27 విప్లవ చరిత్ర—
కమ్యూనిస్టులపై దండయాత్ర 1937 వరకు—మంచూరియాపై
జపాను దాడి—నానాజాతి సమితి—1934 లో ఆస్ట్రియా
కార్మికుల తిరుగుబాటు (ఫిబ్రవరి 12-14), ఫ్రాంసులో జన
రల్ స్ట్రయిక్—స్పెయినులో 1931 లో విప్లవము—1934
మితవాదుల విజయము—అక్టోబరులో అస్టూరియా కార్మికుల
తిరుగుబాటు—హిట్లరు ఆయుధముల పెంచి సైన్యాన్ని పెం
పొందింప జేయుట,—రైను ప్రదేశపు ఆక్రమణ—కోటల



నిర్మాణము—ఫ్రాంసులోను, స్పెయినులోను 1936 లో పాప్యు
లర్ (Popular) ప్రభుత్వాలు. 1935 అబ్సీనియాను ఇటలీ
కబళించుట-1936 స్పెయినులో ఫాసిస్టుల తిరుగుబాటు-1937లో
చీనాపై జపాను దాడి—1938 మార్చిలో జర్మనీ ఆస్ట్రియాను,
పోలెండు లిథూనియాలను ఆక్రమించుట—బ్రిటను ఫాసిస్టు
లకు సాయముచేయుట—అమెరికాలో వివిధ దేశాలలో
విప్లవ పోరాటాలు—ముఖ్యంగా మెక్సికో, క్యూబాలోను—
అమెరికాలో సమ్మెల వ్యాపకం—రూజువెల్టు పాలన.

కార్మికుల కయితే మొదటి పాఠము నుండి ఆరంభించ
డము మంచిది. మిగిలిన తరగతులకు మూడవపాఠము నుండి
(భారత జాతీయోద్యమ చరిత్ర నుండి) ప్రారంభించి నాల్గవ
పాఠము అయిన పిదప గాని లేక ఐదవ పాఠము అయిన
పిదప గాని, మొదటి రెండు పాఠముల తీసుకోవడము
మంచిది.

# మోడల్ కాన్‌స్టిట్యూషనులు.

## సేద్యపు కూలీల సంఘము.

1. (అ) ఈ కూలీల సంఘము సేద్యపు కూలీం
సంఘము అని పిలువబడును.

(ఆ) "సేద్యపు కూలీ" అనగా సంవత్సరము పొడుగు
నను గాని లేక కొన్ని రోజులలోగాని సేద్యమును, సేద్యము
నకు (వ్యవసాయానికి) సంబంధించిన పనులకు తమ జీవి
తముకోసం, మరియొకరివద్ద పనిచేయు మనిషి అని అర్థం.

తనకు ఉన్న భూమిపై స్వయముగా పని చేసికొనుచు
లేక మరియొక వృత్తిని ఏదైనను చేసికొనుచు, అందుండి
వచ్చు రాబడి చాలక మరియొక ఆసామివద్ద పనిచేయు వాడు
కూడ అట్టి సేద్యపు కూలీయే.

(ఇ) సేద్యమునకు సంబంధించిన పనులు — నాగళ్ళు వగైరా చేయు వడ్రంగిపని: ఇరుసులు. కర్రులు. కొడవళ్ళు వగైరా చేసే కమ్మరిపని: చేటలు. తట్టలు. బుట్టలు వగైరా చేయు మేదరిపని

2. ఈ సంఘము కూలీలయొక్క ఈ క్రింది కోర్కెలను పూర్తి గావించుటకు ప్రయత్నించును.

౧. దిన కూలీలు. సంవత్సరపు జీతాలు. సుఖంగా జీవితమును గడపటానికి కావలసిన కనీసం డబ్బు చట్టం చేత నిర్ణయింప బడేటట్లుచేసి, అన్ని స్థలాలందు ఒకే జీతము, కూలీ ఉండేటట్లు ప్రయత్నించును.

౨. 14 వత్సరముల కన్న తక్కువ వయస్సుగల బిడ్డలచే పని చేయించుకోవడాన్ని శాసనముచే ఆపబడేటట్లు చేయుటకు ప్రయత్నించును.

౩. పనివేతలు కూలీ స్త్రీలకు కనుటకు ముందును వెనుకను కనీసము నెల రోజులు నిండు జీతంతో సెలవు ఇవ్వబడేటట్లు చూచును.

౪. సహకార పరపతి సంఘాలను ఏర్పరచేటట్లుచేసి చాల తక్కువ వడ్డీకి అప్పు పుట్టేటట్లు చూచును.

౫. సహకార వస్తు విక్రయ సంఘాలను స్థాపించి కూలీలకు చౌకగా వస్తువులు దొరికేటట్లు చూచును.

౬. ఇంతవరకు ఉన్న అప్పునంతను శాసనముచే రద్దు గావింపబడేటట్లు చూచును.

౭. ఈడువచ్చిన మనుష్యులకు (**Adults**) రాత్రి పాఠశాలలు ఏర్పరపబడేటట్లు చూచును. 14 సం॥ లకు తక్కువ వయస్సుగల బాలురకు అవసరమైన వారికి, రోజునకు ఆరోగ్యవంతమైనట్టియు బలాన్ని ఇచ్చేటట్టియూ ఆహారము ఒకపూటగాని, లేక రెండుపూటలుగాని పెట్టేటట్లు చేయుటకు ప్రయత్నించును.



౮. ఉచితముగా చికిత్స చేయుటకు వైద్యశాలలు స్థాపించేటట్లు చేయుటకు ప్రయత్నించును.

౯. వారమునకు 48 గంటలకన్న ఎక్కువ పని చేయించకూడదు. పని రాత్రులందు చేయవలసి వచ్చినచో వారమునకు 36 గంటలకన్న అధికముగా పని చేయించ కూడదు. ఇట్లు జరిపేదానికి శాసనము ఏర్పడేటట్లు ప్రయత్నించును.

౧౦. సంవత్సరానికి నిండు జీతములో కనీసం 1 నెల అయినను సెలవు యిచ్చేటట్లు చేయడానికి ప్రయత్నించును

౧౧. ముసలివారికి పుపకార వేతనము వచ్చేటట్లు ప్రయత్నించును.

౧౨. జబ్బునకు ప్రమాదములకు నిరుద్యోగమునకు భీమా ఏర్పాటులు చేయబడే దానికి ప్రయత్నించును.

౧౩. కూలీలకు రాజకీయ ఆర్థిక సామాజిక విషయ జ్ఞానము కలుగుటకు కార్మిక పాఠశాలల నేర్పరచును.

౧౪. నీటి వసతి గృహవసతి పరిశుభ్రమైన వీధులు మురికినీరు పొయ్యేదానికి ఏర్పాటులు, సరియైన దీపపు యేర్పాటులు విశ్రాంతి గృహములు వుండేటట్లు ప్రయత్నించును.

౧౫. కార్మికుల మేలుకోసం కావలసిన మిగిలిన పనులన్నిటిని చేసేదానికి ప్రయత్నించును.

3 (అ) 2వ సెక్షనులో చెప్పబడిన వుద్దేశములను పూర్తి గావించుటకు కావలసిన సంఘటనకు ప్రచారమునకై చేయబడు కరపత్రము వగైరాలకును అవసరమైనచో కేసుల పొందుటకు సమ్మె కట్టవలసియుండిన అట్టి సమ్మెలకును మరియే యితర చట్టసమ్మతములైన పనులకును దీని ఆదాయమంతయు వుపయోగింపబడును.

(ఆ) 2వ సెక్షనులో చెప్పబడిన వుద్దేశములలో దేనినైనను స్వయముగా చేయుటకు పూనుకొనిన దానికి కావలసి

నంతవరకు డబ్బును సామాన్యనిధి నుండీ వుపయోగించును.

(ఇ) కూలీల మహాసభ దీనికి విరుద్ధముగా నిర్ణయించు నంతవరకు సాధారణ నిధిలో సగము సమ్మె నిధిగా నుంచబడును. మిగిలిన సగము కూలీల సహాయనిధిగా వుంచబడును.

4. సభ్యుల పట్టీ ఒకటి వారి వృత్తులతో సహా వుంచబడును. సంఘము పనిచేయు గంటలలో సభ్యులును కార్యనిర్వాహక సభ్యులును దానిని పరిశీలించవచ్చును.

5. 15 సంవత్సరములు నిండిన సేద్యపు కూలీలందరు స్త్రీలనక పురుషులనక ఒకే కుటుంబమునకు చెందిననూ నెలకు 1 రోజు తాము సంపాదించు కూలీ యిచ్చుచూ వచ్చిన సభ్యులగుదురు.

6 (అ) ప్రతి సభ్యుడును కార్యనిర్వాహక వర్గము వారియు మహాసభ వారియు తీర్మానముల ననుసరించి నడుచుకొన చుండవలయును. దానికి వ్యతిరేకముగా నడచుకొనువారు సంఘమునుండి పంపివేయుటకు లోనగుదురు.

(ఆ) మూడు నెలలు వరుసగా చందా చెల్లించనట్టి వారు కూడా పై శిక్షలకు లోనగుదురు.

(ఇ) ఏ సభ్యుడైననూ అట్టు తొలగించబడిన కార్యనిర్వాహం యొక్క యీ నిశ్చయమును గూర్చి మహాసభకు అపీలు చేసుకొన వచ్చును.

(ఈ) జరిమానాను విధించు అధికారము కార్యదర్శికి వుండి కాని జరిమానా మొత్తమునకు మించియుండ కూడదు. జరిమానాను అన్యాయంగా విధించినట్లు ఆ సభ్యుడు తలచిన కార్యనిర్వాహక సంఘమునకు అపీలు చేసుకొనవచ్చును.

(ఉ) సంఘమునుండి తొలగింపబడిన సభ్యులు వారు పరిపాలించుకొనిన హక్కులను సౌకర్యములను కూడ పోగొట్టుకొనెదరు. వారి చందా వారికి తిరిగి ఇవ్వబడదు.



(ఊ) కార్యనిర్వాహక వర్గమువారు 5 మంది అంగీకరించిననే సభ్యుని సభ్యత్వమును రద్దుపరచ గలరు.

7. సభ్యుల యొక్క సభ మహాసభయని వ్యవహరింపబడును. మహాసభ 7 గురు సభ్యులు గల కార్యనిర్వాహక సంఘమును ఎన్నుకొనును. అందు ఒకరు అధ్యక్షుడుగను మరియొకరు కార్యదర్శిగను వుందురు. అధ్యక్షుడు మహాసభకు కూడ అధ్యక్షుడుగా నుండును. ఆ సభ్యులలో ముగ్గురిని వారు మహాసభ సభ్యులు కాకపోయినను ఎన్నుకొనవచ్చును.

8. (అ) కార్యనిర్వాహక వర్గము వారి నందిరినికాని, వారిలో ఎవరినైనను కాని, మహాసభ వారు సమావేశమై తొలగించ వచ్చును. వెంటనే నూతన సభ్యులను కార్యనిర్వాహక వర్గమునకు ఎన్నుకొన వలయును.

(ఆ) కార్యనిర్వాహక వర్గములోని ఎవరైనను తమ సభ్యత్వమునకు రాజీనామా పెట్టవచ్చును. వానిని అంగీకరించు భారం మహాసభ వారిది. అట్టి మహాసభను వెంటనే సమావేశ పరుపవలయును. మహాసభ అంగీకరించు వరకు వారు తమతమ పనులను నిర్వర్తించు చుండవలెను.

9, (అ) కార్యదర్శి పరంగా ధనము, లెక్కల పుస్తకములు, వుత్తర ప్రత్యుత్తరములు వుండును. కార్యదర్శిగావించు ప్రతి పనిమీదను, అధ్యక్షుని సంతక ముండవలయును. కార్యనిర్వాహక వర్గమువారి ఆదేశములను కొనసాగించు భారము కార్యదర్శిదే.

(ఆ) అధ్యక్షుడు కార్యదర్శి తన పనిని సరిగా నిర్వర్తించునట్లు చేయు భారము అతనిదియే.

(ఇ) కార్యదర్శి 3 దినముల నోటీసిచ్చి కార్యనిర్వాహక సభను సమావేశ పరచును. మహాసభ కార్యనిర్వాహక వర్గం సభ్యులలో 3 రు గాని లేక సాధారణ సభ్యులలో 5 వ

వంతుగాని కోరిన కార్యదర్శి 7 దినములు నోటీసిచ్చి సమావేశ పరచును. మహాసభ సంవత్సరము పూర్తియైన మరుసటి దినమే కూడును.

(ఈ) కార్యదర్శి అత్యవసరమైన విషయములను చర్చించుటకు రెండు సభలను 24 గంటల నోటీసిచ్చి సమావేశ పరచగలడు.

(ఉ) కార్యనిర్వాహక వర్గము యొక్క కోరము 4 గురు, మహాసభ కోరము నూటికి 30 మంది.

(ఊ) మహాసభలో వుపపాదన లన్నియు తీర్మానము లగుటకు అధిక సంఖ్యాకులచే ఒప్పుకొన బడవలయును. సమ్మెలు గావించుట, సంఘముల యొక్క నియమములు మార్చుట వీనికి సంబంధించిన వుపపాదన లన్నియు మొత్తం సభ్యులలో 100 కి 75 మందిచే అంగీకరింప బడవలయును.

10 (అ) డబ్బు, కార్యనిర్వాహక వర్గము వారిచే అంగీకరింప బడిన బ్యాంకులలో గాని మరి ఇతర స్థలములలో గాని వుంచబడును.

(ఆ) లెక్కలను కార్యనిర్వాహక సభా సభ్యులు 3 దినములు నోటీసిచ్చి తణిఖీ చేసికొన వచ్చును. మహాసభ సభ్యులు ఒక సభను సమావేశ పరచి అట్టి సభలో తనిఖీ చేసుకొనవచ్చును.

11. ఈ కూలీల సంఘము అప్పుడుండు సభ్యులలో నూటికి 80 మంది అంగీకరించిన రద్దు చేయబడును. దానికి యుండు ధనము సభవారి ఇష్టప్రకారము ఖర్చుచేయబడును.

12. సంవత్సరమునకు తక్కువగాని ప్రతి సభ్యుడును సంఘముచే యేర్పాటు చేయబడు సౌకర్యములకు (సహాయ నిధి నుండి) మహాసభవారిచే తీర్మానింపబడు నియమముల అనుసారము పొందును.



# పారిశ్రామిక కూలీ సంఘాలు.

పారిశ్రామిక కూలీల సంఘాలకు కూడ, వ్యవసాయ కూలీల సంఘపు నిబంధన లాంటివే వర్తిస్తాయి. కాని, ఒక పట్టణములోని ఒక వృత్తికి సంబంధించిన ట్రేడు యూనియనును ఏర్పరచి నపుడు, ఆ పట్టణముతో ఆవృత్తిలోని వివిధ ఫ్యాక్టరీలకు, వివిధ మిల్లులకు, వివిధ ప్రెస్సులకు, ఒక్కొక్క దానికి, ఒక్కొక్క చిన్న కమిటీని ఏర్పాటు చేయవలసి యుంటుంది. ఉదాహరణగా బెజవాడ ప్రెస్సు వర్కర్సు యూనియను ఉంటే, బెజవాడలోని ప్రతి ప్రెస్సుకు ఒక్కొక్క దానికొక ప్రెస్ కమిటీ ఉండాలి. ఈ ప్రెస్ కమిటీలు, యూనియనులో శాఖలుగా ఉంటాయి. అదేవిధంగా వేరుసెనగ నూనె ఫ్యాక్టరీ కూలీల సంఘము కూడ, ప్రతి మిల్లులోను ఒక మిల్లు కమిటీ ఏర్పాటుచేయాలి. ప్రెస్సుగాని మిల్లుగాని పెద్దది అయిన కమిటీలో సభ్యు లెక్కువ మంది ఉండేటట్లు చేయవచ్చు. లేకుంటే ముగ్గురుగాని 5 గురుగాని కమిటీగా ఏర్పడవచ్చు.

# రైతు సంఘము

రైతు:—పొలము స్వంతమయినా లేక కవులుకు తీసుకొనిన దయినా స్వయముగా పనిచేస్తూగాని, లేక కేవలం మేనేజ్‌మెంటు చేస్తూగాని వ్యవసాయ కూలీలచే సాగు చేయించే వ్యక్తి, లేక కేవలము తన కుటుంబములోని వారి యొక్కగాని లేక ఇరుగుపొరుగు వారి యొక్కగాని సహాయముతోగాని సాగుచేసే వ్యక్తి.

ఈ నిర్వచనము కాక, మిగిలిన నిర్మాణ విధానమంతా పశ్చిమ గోదావరి జిల్లా రైతు సంఘముయొక్క నిబంధనల

ననుసరించి ఏర్పాటు చేసుకోవచ్చును. లేదా వ్యవసాయ కూలీ సంఘపు నిర్మాణము వంటిది ఏర్పాటు చేసుకోవచ్చు.

## యువజన సంఘము.

ఉద్దేశములు:—

అంధ్రరాష్ట్ర యువజన సంఘ ప్రణాళికలోనివి.

నిబంధనలు:—

1. 14 సం॥లకు మించి 25 సం॥ లోపుగ వయస్సు గలిగి, సంఘ ఉద్దేశములను అంగీకరించి నియమాలను పాటించడానికి అంగీకరించిన ప్రతివ్యక్తి సభ్యుడు కావచ్చును.

2. 25 సం॥లకు మించినవారు కార్యనిర్వాహక సంఘములలో మాత్రము మూడవవంతు వరకు ఎన్నుకొనబడవచ్చును.

నిర్మాణము!—

వ్యవసాయ కూలీలకు సూచించినట్టిదే ఉంచుకొనవచ్చును.

## స్త్రీ సంఘము.

ఉద్దేశము:—

స్త్రీల యొక్క శారీరక, మానసిక, వికాసమునకు ఆర్థిక, రాజకీయ. సాంఘిక హక్కుల కొరకు కృషి సల్పుట.

(ఈ సంఘము స్త్రీలయొక్క ఏయే కష్టములను తొలగించడానికి, ఏయే హక్కుల కొరకు పోట్లాడునో వాని నన్నింటిని పేర్కొనవచ్చును.)

సభ్యత్వము:—

సంఘ నిబంధనలకు కట్టుబడి, పై ఉద్దేశము కొరకు పాటుపడు ప్రతి స్త్రీయు, సభ్యురాలుగా చేరవచ్చును.



నిర్మాణము:—

వ్యవసాయ కూలీల సంఘమునకు సూచించినట్టిదే ఉంచుకొనవచ్చును.

## విద్యార్థి సంఘములు.

ఉద్దేశము:—

విద్యార్థుల యొక్క శారీరక, మానసిక వికాసము కొరకు, సర్వవిధముల ప్రయత్నించుట.

(విద్యార్థుల యొక్క ఏయే కష్టాలను తొలగించడానికి, ఏయే హక్కుల కొరకు పోట్లాడేది ఏయే విధుల నిర్వర్తించడానికి శిక్షణ యిచ్చేది పేర్కొనవచ్చును.)

సభ్యత్వము:—

ప్రతి స్కూలులోని, ప్రతి కాలేజీలోని, లేక ఏ విషయము నందైనను శిక్షణ ఇచ్చే ప్రతీ సంస్థలోని, బాల బాలికలు, సభ్యులుగ ఉండవచ్చును.

అయితే,

ఒక పట్టణానికి ఒక జనరల్ విద్యార్థి సంఘము,

దానికి శాఖలు

ప్రతి కళాశాల, ప్రతి స్కూలు, ప్రతి విద్యాలయములో ఉండాలి.

వీనిలోను ప్రతి తరగతికి ఒక ఉపశాఖ ఉండాలి.

హైస్కూలు విద్యార్థి సంఘాలు రెండు పెద్ద భాగములుగా ఉండడము మంచిది. మూడవ ఫారము వరకు విద్యార్థులు ఒక భాగము. నాలుగు, ఐదు, ఆరు ఫారముల విద్యార్థులు రెండవ భాగము.

# నవశక్తి (త్రైమాసిక పత్రిక)

సంవత్సర చందా రు 3-0-0
విడి ప్రతి ఒక అణా